ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం
11,డిసెంబరు 2022

Circulated by Hyderabad, Warangale , Khammam, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

# కొత్త కొలువులు

- పోలీసు, ఆర్ అండ్ బీ, గురుకులాలకు మంజూరు
- పోలీసు శాఖలో 3,966.. ఆర్ అండ్ బీలో 472
- జ్యోతిబాపూలే గురుకులాల్లో 2,591 కొలువులు
- కొలువుల తర్వాత.. అభివృద్ధి పనులకు ప్రాధాన్యం
- క్యాబినెట్ భేటీలో కేసీఆర్ వ్యాఖ్యల మర్మం ఇదేనా?
- వానాకాలం వచ్చేలోపే రోడ్ల నిర్మాణం
- పూర్తిచేయాలని, ఆ తర్వాత ఎన్నికలన్న సీఎం

2లో

హైదరాబాద్ : రాష్ట్ర పోలీసు శాఖలో కొత్త పోస్టుల భర్తీకి తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. శాంతిభద్రతల పరిరక్షణలో దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రంలో పోలీసు శాఖను మరింత పటిష్టం చేయాలని కేబినెట్ నిర్ణయించింది. పెరుగుతున్న సాంకేతికత, మారుతున్న సామాజిక పరిస్థితులలో, నేరాల తీరు కూడా మారుతున్న నేపథ్యంలో నేరాల అదుపునకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలనీ, అందుకు అనుగుణంగా సిబ్బందిని నియమించుకోవాలని మంత్రివర్గం నిర్ణయించింది. నార్కోటిక్ డ్రగ్స్, గంజాయి తదితర మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్‌ను దెబ్బతీస్తూ శాంతిభద్రతల సమస్యగా పరిణమిస్తున్నాయనీ కేబినెట్ చర్చించింది.%డ్రగ్స్ నేరాలను అరికట్టి నిర్మూలించేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ





## టీపీసీసీ కార్యవర్గం నుంచి..

# కోమటిరెడ్డి ఔట్

- రాజకీయ వ్యవహారాల కమిటీలోనూ నై
- ఏ కమిటీలోనూ చోటివ్వని అధిష్ఠానం
- 22 మందితో పీఏసీ నియామకం
- రేవంత్ అధ్యక్షతన ఎగ్జిక్యూటివ్ కమిటీ
- అందరి అభిప్రాయాలకూ
- ప్రధాన కార్యదర్శులతో భారీ కార్యవర్గం
- మొత్తంగా 180 దాటిన సభ్యుల సంఖ్య

2లో

## కేసీఆర్ కొడుకును సీఎం చేస్తడు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్ని అవమానిస్తడు : బండి సంజయ్

జగిత్యాల జిల్లా : "బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లారా... మీరెప్పటికీ సీఎం కాలేరు. కొడుకును సీఎం చేసి మిమ్ముల్ని కేసీఆర్? అవమానిస్తరు.

# ట్రిపుల్ ఐటీలో మినీ టీ హబ్



## రూ.5 కోట్లతో సైన్స్‌బ్లాక్ ఏర్పాటు

- మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు
- వర్సిటీకి ప్రత్యేకంగా సోలార్ పవర్‌ప్లాంట్
- విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి
- మెస్ సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం
- ఆర్జీయూకేటీ స్నాతకోత్సవంలో మంత్రి కేటీఆర్
- విద్యార్థులకు 2,200 ల్యాప్‌టాప్‌ల అందజేత

నిర్మల్: బాసర ట్రిపుల్ ఐటీలో మినీ టీ–హబ్‌ను అతిత్వరలో ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తమవంతు పాత్ర పోషిస్తామని తెలిపారు. శనివారం నిర్మల్ జిల్లా బాసరలోని రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ (ఆర్జీయూకేటీ) స్నాతకోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అంతకుముందు ప్రత్యేక హెలికాప్టర్‌లో మంత్రులు సబితాఇంద్రారెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి ఆర్జీయూకేటీకి చేరుకున్న కేటీఆర్.. ట్రిపుల్ ఐటీపై గతంలో ఇచ్చిన హామీల అమలును అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాన్ఫరెన్స్‌హాల్‌లో జరిగిన స్నాతకోత్సవంలో ఆయన పాల్గొన్నారు. 570మంది విద్యార్థులకు ఇంజినీరింగ్ పట్టాలు అందజేయడంతోపాటు, గత మూడేండ్లలో ఆయా విభాగాల్లో వర్సిటీ టాపర్లుగా నిలిచిన 36 మంది విద్యార్థులకు మంత్రి కేటీఆర్ స్వర్ణపతకాలను ప్రదానం చేశారు. 2,200 మంది విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ సమక్షంలో టీ–హబ్ ప్రతినిధులతో ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ సతీశ్‌కుమార్ ఒప్పందం(ఎంవోయూ) చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. విద్యార్థులను తీర్చిదిద్దడంలో బాసర ట్రిపుల్ ఐటీ పాత్ర మరువలేనిదని కొనియాడారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తూనే.. కొత్తగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను క్యాంపస్‌లో చేపట్టనున్నట్టు మంత్రి కేటీఆర్ తెలిపారు.

విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచన మేరకు రూ.5 కోట్లతో సైన్స్ బ్లాక్‌ను

2లో

# హిమాచల్ సీఎంగా సుఖ్విందర్

- హిమాచల్ సీఎంగా సుఖ్విందర్
- డిప్యూటీగా ముకేశ్ అగ్నిహోత్రి
- ప్రకటించిన కాంగ్రెస్ అధిష్ఠానం
- నేడే ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ: హిమాచల్‌ప్రదేశ్‌కు కాబోయే ముఖ్యమంత్రి ఎవరనే సస్పెన్స్‌కు కాంగ్రెస్ అధిష్ఠానం తెర దించింది. ఆ రాష్ట్ర పీసీసీ మాజీ అధ్యక్షుడు సుఖ్విందర్ సింగ్ సుఖు పేరును ముఖ్యమంత్రిగా ఖరారు చేసింది. హమీర్‌పూర్ జిల్లా నాదౌన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సుఖు.. ఆదివారం

2లో



# షర్మిల ఆమరణ దీక్ష.. క్షీణించిన ఆరోగ్యం

వైఎస్ఆర్?టీపీ అధ్యక్షురాలు షర్మిల హైదరాబాద్ లోటస్ పాండ్ లోని తన నివాసంలో ఆమరణ దీక్ష చేస్తున్నారు. దీంతో ఆమె ఆరోగ్యం క్షీణిస్తోందని తెలుస్తోంది. ఇవాళ సాయంత్రం వైఎస్ వివేకానంద రెడ్డి కూతురు డాక్టర్ సునీత, డాక్టర్ ప్రవీణ్ ల బృందం షర్మిలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ లెవల్స్ పడిపోయాయని, బ్లడ్ ప్రెషర్ తక్కువగా ఉందన్నారు. వెంటనే షర్మిలను హాస్పిటల్ కు తరలించి, చికిత్స అందించాలని డాక్టర్లు సూచించారు. రెండు రోజులుగా షర్మిల దీక్ష చేస్తున్నారు. పాదయాత్రకు పర్మిషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిన్న మధ్యాహ్నం నుంచి షర్మిల ఆమరణ దీక్షను చేపట్టారు. పార్టీ కార్యకర్తలను పోలీసులు లోపలికి అనుమతించడం లేదు.



# కొత్త కొలువులు

(మొదటి పేజీ తరువాయి)

కమిషనరేట్లు, కమాండ్ కంట్రోల్ సెంటర్, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, తెలంగాణ సైబర్ సేఫ్టీ బ్యూరో పరిధిలో 3,966 పోస్టులను వివిధ కేటగిరీలలో భర్తీ చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి నియామక ప్రక్రియ చర్యలు చేపట్టాలని రాష్ట్ర హోంశాఖను కేబినెట్ ఆదేశించింది.

వీటితోపాటు.. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో.. శాంతిభద్రతలను మరింతగా మెరుగు పరిచేందుకు, పోలీసు వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి, నూతన పోలీస్ స్టేషన్లు, నూతన సర్కిల్ లు, నూతన డివిజన్ల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

## కేసీఆర్ కొడుకును సీఎం చేస్తడు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్ని అవమానిస్తడు : బండి సంజయ్



(మొదటి పేజీ తరువాయి)

అందుకే బీజేపీతో కలిసి రండి... ప్రగతి భవన్ బద్దలు కొడదాం"అని తెలంగాణ బీజేపీ చీఫ్? బండి సంజయ్ పిలుపునిచ్చారు. వచ్చే ప్రభుత్వంలో పోలీసులు మొట్టమొదట ఉరికించేది కేసీఆర్ నే అని వ్యాఖ్యానించారు. జగిత్యాల జిల్లా కోరుట్లలో జరిగిన ప్రజాసంగ్రామ పాదయాత్ర రోడ్ షోలో బండి సంజయ్ మాట్లాడారు. లక్ష కోట్ల దొంగ సారా దందాతో రాష్ట్రం తలదించుకునే దుస్థితి తెచ్చిన కేసీఆర్ బిడ్డను ఎందుకు అరెస్ట్ చేయకూడదని ప్రశ్నించారు. "నీ బిడ్డ స్వాతంత్ర్య సమరయోధురాలా?... ఆమెను అరెస్ట్ చేస్తే ఎందుకు నిరసన తెలపాలి?"అని ఆయన కామెంట్? చేశారు.టీఆర్ఎస్ పేరు నుంచి తెలంగాణను తీసేసినందుకు రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలన్నారు. బొంబాయి, దుబాయ్, బొగ్గు బాయి నినాదం ఏమైందని కేసీఆర్? ను బండి సంజయ్? ప్రశ్నించారు. గల్ఫ్ లో చచ్చిపోయిన ప్రవాస భారతీయుల శవాలను వారం రోజుల్లో కూడా తీసుకురాలేని చేతకాని దద్దమ్మ కేసీఆర్ అని మండిపడ్డారు. తెలంగాణ చిన్నమ్మ సుష్మా స్వరాజ్ లేకుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేదేనా? అని ప్రజలను అడిగారు. శ్రీకాంతాచారి, పోలీస్ కిష్టయ్య, సుమన్ వంటి అమరుల త్యాగాల వల్లే తెలంగాణ ఏర్పడిందన్నారు. తెలంగాణకు కేంద్రం ఇస్తున్న నిధులను కేసీఆర్? డైవర్ట్ చేస్తుండన్నారు. తెలంగాణలో కాషాయపు రాజ్యం వస్తే రజాకారుల వారసులను తరిమికొడతామని బండి సంజయ్? హెచ్చరించారు.

## హిమాచల్ సీఎంగా సుఖ్విందర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాణ స్వీకారం చేయనున్నారు. డిప్యూటీ సీఎంగా ముకేశ్ అగ్నిహోత్రిని పార్టీ అధిష్ఠానం ఓకే చేసింది. శనివారం సాయంత్రం కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సమావేశమై శాసనసభా పక్ష నేతగా సుఖును ఎన్నుకొన్నారు.కాగా, అంతకుముందు శుక్రవారం సాయంత్రం రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రిని నిర్ణయించే అధికారాన్ని ఆ పార్టీ అధిష్ఠానానికి అప్పగిస్తూ హిమాచల్‌ప్రదేశ్ ఎమ్మెల్యేలు తీర్మానించారు. సీఎం పీఠం పోటీలో మొన్నటిదాకా ప్రతిపక్ష నేతగా వ్యవహరించిన ముకేశ్ అగ్నిహోత్రి, సుఖు, సీనియర్ నేత హర్షవర్ధన్ చౌహాన్, ప్రతిభాసింగ్ నిలిచారు. అయితే, అధిష్ఠానం సుఖు పేరునే ఫైనల్ చేసింది. మొత్తం 68 సీట్లకు గానూ కాంగ్రెస్ 40 సీట్లు గెలుచుకొని అధికారాన్ని చేజిక్కించుకొన్నది. ఆదివారం నాటి ప్రమాణస్వీకారోత్సవానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సీనియర్ నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ హాజరుకానున్నారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన సుఖు.. సిమ్లాలోని హిమాచల్‌ప్రదేశ్ యూనివర్సిటీలో చదువుతూ సామాజిక కార్యకర్తగా ఎదిగారు. 1980ల్లో కాంగ్రెస్ విద్యార్థి విభాగం నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా స్టేట్ చీఫ్ బాధ్యతలు చేపట్టారు. పూర్తి స్థాయి రాజకీయాల్లోకి వచ్చాక 2000ల్లో స్టేట్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడయ్యారు. 2019 నుంచి ప్రతిభాసింగ్ బాధ్యతలు చేపట్టే వరకు పీసీసీ చీఫ్‌గా పనిచేశారు.

### గుజరాత్ సీఎంగా మళ్లీ భూపేంద్రకే పగ్గాలు

గాంధీనగర్: గుజరాత్ ఎన్నికల్లో అధికార పీఠాన్ని కైవసం చేసుకొన్న బీజేపీ. సీఎం అభ్యర్థిగా భూపేంద్ర పటేల్‌నే కొనసాగించనున్నది. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ఆయనను శనివారం శాసనసభాపక్ష నేతగా ఎన్నుకొన్నారు. ఈ నెల 12న ముఖ్యమంత్రిగా ఆయన పదవీ స్వీకారం చేయనున్నారు.

## షర్మిల ఆమరణ దీక్ష.. క్షీణించిన ఆరోగ్యం

పార్టీ నేతలు, కార్యకర్తలు రాకుండా మూడు వైపుల బారికేడ్లు పెట్టారు. అయితే ప్రభుత్వం తన ప్రజా ప్రస్థానం పాదయాత్రకు పర్మిషన్ ఇచ్చేంత వరకూ దీక్ష కొనసాగిస్తానని షర్మిల తేల్చి చెప్పారు.

## కిడ్నాప్ అయిన ఆరు నెలల తర్వాత.. ముగ్గురి అస్థిపంజరాలు కనుగొన్న పోలీసులు

రాంచీ: కిడ్నాప్ అయిన ఆరు నెలల తర్వాత ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురి అస్థిపంజరాలను పోలీసులు కనుగొన్నారు. జార?ండ్‌లోని సింగ్‌భూమ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. తంత్‌నగర్ ప్రాంతంలోని సిద్మా గ్రామానికి చెందిన 60 ఏళ్ల జగదీష్ రజక్, 55 ఏళ్ల భార్య శారదా దేవి, వారి మనవడు 17 ఏళ్ల రాజ్ రజక్ మే నెలలో కిడ్నాప్ అయ్యారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు దర్యాప్తు కోసం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేశారు. భూ వివాదం నేపథ్యంలో ముగ్గురి కుటుంబ సభ్యులను మరో కుటుంబానికి చెందిన వారు కిడ్నాప్ చేసినట్లు దర్యాప్తులో తెలిసింది. దీంతో గ్రామం నుంచి పారిపోయిన ప్రధాన నిందితుడు వికాష్ బెహ్రా, అతడి కుటుంబ సభ్యుల కోసం ఆరు నెలలుగా పోలీసులు వెతుకుతున్నారు. నిందితులంతా పొరుగున ఉన్న ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలు మారుతున్నట్లు దర్యాప్తులో తెలుసుకున్నారు.%ఈ క్రమంలో వికాష్ బెహ్రా ఇద్దరు భార్యలైన 36 ఏళ్ల సుస్మిత, 23 ఏళ్ల పార్వతీతోపాటు 51 ఏళ్ల సికు, 32 ఏళ్ల సుశీల్ జముదాను గురువారం పశ్చిమ సింగ్‌భూమ్ జిల్లాలో పోలీసులు అరెస్టు చేశారు. వారిని ప్రశ్నించగా జముదా, సికు నుంచి కీలక సమాచారం రాబట్టారు.

# టీపీసీసీ కార్యవర్గం నుంచి.. కోమటిరెడ్డి ఔట్

(మొదటి పేజీ తరువాయి)



న్యూఢిల్లీ/హైదరాబాద్, కాంగ్రెస్ అధిష్ఠానం ఎట్టకేలకు టీపీసీసీ కార్యవర్గాన్ని విస్తరించింది. ఏకంగా 24 మంది ఉపాధ్యక్షులు, 84 మంది ప్రధాన కార్యదర్శులు, 40 మంది ఎగ్జిక్యూటివ్ సభ్యులతో జంబో కార్యవర్గాన్ని నియమించింది. దీంతోపాటు 18 మంది సభ్యులు, నలుగురు ఆహ్వానితులతో నూతన రాజకీయ వ్యవహారాల కమిటీని కూడా ఏర్పాటు చేసింది. రానున్న ఎన్నికలను ఎదుర్కొనే కమిటీ కావడంతో పార్టీ నేతలందరి సూచనల్నీ పరిగణనలోకి తీసుకుని శనివారం ఈ నియామకాలు చేపట్టింది. వీరితోపాటు 26 డీసీసీలకు అధ్యక్షులనూ నియమించింది. తొమ్మిది డీసీసీలకు అధ్యక్షుల నియామకాన్ని మాత్రం పెండింగ్‌లో పెట్టింది. కాగా, మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా పార్టీకి నష్టం కలిగించేలా వ్యవహరించిన సీనియర్ నేత, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కొత్త కార్యవర్గంలో మొండి చెయ్యి చూపించింది. పైగా కీలక నిర్ణయాలు తీసుకునే రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) నుంచి కూడా ఆయనను తప్పించింది. పార్టీ ముఖ్యనేతలందరికీ ఏదో ఒక కమిటీలో చోటు దక్కినా.. కోమటిరెడ్డికి మాత్రం ఏ కమిటీలోనూ స్థానం కల్పించలేదు. తద్వారా ఏ స్థాయి నేతలైనా క్రమశిక్షణ మీరితే పక్కన పెట్టేస్తామనే సంకేతాన్ని ఇచ్చింది. పార్టీకి సంబంధించి రాష్ట్ర స్థాయిలో విధానపరమైన నిర్ణయాలు తీసుకునే పీఏసీని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్కం ఠాగూర్ చైర్మన్‌గా అధిష్ఠానం ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టివిక్రమార్క, పీసీసీ మాజీ అధ్యక్షులు వి.హనుమంతరావు, పొన్నాల లక్ష్మయ్య, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రులు జానారెడ్డి, గీతారెడ్డి, జీవన్‌రెడ్డి, షబ్బీర్ అలీ, మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ, కేంద్ర మాజీ మంత్రులు రేణుకా చౌదరి, బలరాం నాయక్, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్, ఏఐసీసీ కార్యదర్శులు చిన్నారెడ్డి, శ్రీధర్‌బాబు, వంశీచంద్‌రెడ్డి, సంపత్‌కుమార్‌లను సభ్యులుగా నియమించారు. అలాగే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు అజరుద్దీన్, అంజన్‌కుమార్ యాదవ్, జగ్గారెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్‌లను పీఏసీకి ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించారు. గత పీఏసీకి ఉన్న కన్వీనర్ పోస్టును తొలగించారు.

### 40 మందితో ఎగ్జిక్యూటివ్ కమిటీ..

టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన 40 మంది ముఖ్య నేతలతో కొత్తగా ఎగ్జిక్యూటివ్ కమిటీని అధిష్ఠానం నియమించింది. మాణిక్కం ఠాగూర్ మినహా పీఏసీ సభ్యులందరూ ఈ కమిటీలో ఉన్నారు. వారు కాకుండా.. సీనియర్ నేతలు పి.సుదర్శన్‌రెడ్డి, రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, సంభాని చంద్రశేఖర్, నాగం జనార్దన్‌రెడ్డి, గడ్డం ప్రసాద్‌కుమార్, సి.రామచంద్రారెడ్డి, కొండా సురేఖ, జి.వినోద్, సీతక్క, పొదెం వీరయ్య, జెట్టి కుసుమ్‌కుమార్, ఆలేటి మహేశ్వర్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు, పొన్నం ప్రభాకర్, కోదండరెడ్డి, ఈరవత్రి అనిల్‌కుమార్, వేం నరేందర్‌రెడ్డి, మల్లు రవి, సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీకి ఈ కమిటీలో చోటు కల్పించారు. గతంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు కలిసి ఎగ్జిక్యూటివ్‌గా వ్యవహరించగా.. ఈసారి రేవంత్ అధ్యక్షతన ఎగ్జిక్యూటివ్ కమిటీని అధిష్ఠానం నియమించడం గమనార్హం. ఇక ఇప్పటికే కొత్తగా 24 మంది ఉపాధ్యక్షులను నియమించడంతో ఇప్పటికే ఉన్న పది మంది సీనియర్ ఉపాధ్యక్షులను కలుపుకొని ఈ సంఖ్య 34కు చేరినట్లయింది. కొత్తగా ఉపాధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతీరెడ్డి, బండ్రు శోభా భాస్కర్, కొండ్రు పుష్పలీల, నేరెళ్ల శారద గౌడ్, సీహెచ్ విజయరమణరావు, చామల కిరణ్‌రెడ్డి, చెరుకు సుధాకర్‌గౌడ్, దొమ్మాటి సాంబయ్య, శ్రవణ్ కుమార్‌రెడ్డి, ఎర్ర శేఖర్, జీ వినోద్, గాలి అనిల్‌కుమార్, మదన్ మోహన్‌రావు, మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎంఆర్‌జీ వినోద్ రెడ్డి, ఒబెదుల్లా కొత్వాల్, పోట్ల నాగేశ్వర్‌రావు, రాములు నాయక్, సంజీవరెడ్డి, సిరిసిల్ల రాజయ్య, టి.వజ్రేశ్ యాదవ్, తాహెర్ బిన్ రంధానీ నియమితులయ్యారు. ఇప్పటివరకు జరిగిన నియామకాలతో కార్యవర్గ సభ్యుల సంఖ్య 180 దాటింది. దీనికితోడు సంయుక్త కార్యదర్శులు, నియోజకవర్గానికి ఒకరు చొప్పున కార్యదర్శుల నియామకాలు కూడా జరిగితే కార్యవర్గ సభ్యుల సంఖ్య 300 దాటనుంది.

# ట్రిపుల్ ఐటీలో మినీ టీ హబ్

(మొదటి పేజీ తరువాయి)



ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు. మిషన్ భగీరథ ద్వారా యూనివర్సిటీకి స్వచ్ఛమైన తాగునీటిని అందించేలా అధికారులను ఆదేశిస్తామని, యూనివర్సిటీ ఆవరణలోని చెరువును హెచ్ఎండీఏ సహకారంతో సుందరీకరిస్తామని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా యూనివర్సిటీ మొత్తానికి సౌరవిద్యుత్తు అందేలా సోలార్‌పవర్ ప్లాంటును ఏర్పాటు చేస్తామని కేటీఆర్ విద్యార్థులకు హామీ ఇచ్చారు.

### భవిష్యత్తు త్రీడీదే..

డిజిటలైజేషన్ తర్వాత టెక్నాలజీ వేగంగా విస్తరించిందని, అలాంటి విపణిలో తెలంగాణ గ్రామీణ ప్రాంత విద్యార్థులు భాగమవడం అభినందనీయమని ప్రశంసించారు. 'మారుతున్న సాంకేతికత నేపథ్యంలో ప్రపంచం త్రీ–డీ వైపు దృష్టిసారిస్తున్నది. రాబోయే రెండు దశాబ్దాలపాటు దానిదే రాజ్యం. త్రీ–డీ.. అంటే డిజిటలైజేషన్, డీకార్బనైజేషన్, డీసెంట్రలైజేషన్. భవిష్యత్తు అంతా వీటి చుట్టే తిరుగుతుంది' అని కేటీఆర్ వివరించారు. ట్రిపుల్ ఐటీలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ట్రిపుల్‌ఐటీ ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్ వెంకటరమణ, డైరెక్టర్ సతీశ్‌కుమార్‌తోపాటు విద్యార్థిని, విద్యార్థులతో సమావేశమైన మంత్రి కేటీఆర్.. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై అధికారులతో సమీక్షించారు. రెండు నెలలక్రితం తాను ఇచ్చిన హామీలన్నింటినీ ఏమేరకు పూర్తిచేశారని ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్ వెంకటరమణను అడిగి తెలుసుకున్నారు. మెస్ సమస్య పరిష్కారంలో జాప్యంపై వీసీపై కేటీఆర్ అసంతృప్తి వ్యక్తంచేశారు. మెస్ టెండర్లను వెంటనే పూర్తిచేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అనంతరం మంత్రులు విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, యూనిఫాం, షూస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బాల్క సుమన్, స్థానిక ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, ఎమ్మెల్సీ దండె విఠల్, కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీ తదితరులు పాల్గొన్నారు.

### ఐటీలో తెలంగాణ టాప్

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో తెలంగాణ దేశంలోనే ముందు వరుసలో ఉన్నదని మంత్రి కేటీఆర్ తెలిపారు. పారిశ్రామిక రంగంలో రాష్ట్రం విప్లవాత్మక ప్రగతిని సాధించిందన్నారు. టీఎస్ ఐపాస్ ద్వారా 20 వేలకు పైగా పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చాయని, ఇప్పటికే అనేక ప్రముఖ ఐటీ కంపెనీలు తెలంగాణలో తమ ఉత్పత్తులను ప్రారంభించాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఆధునిక సాంకేతికతను అందుకోవడంలో ముందుండాలని, తద్వారా గ్లోబల్ లీడర్లుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. తమలోని నైపుణ్యాన్ని పెంచుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, పది మందికి ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలని కేటీఆర్ సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా రాష్ట్రంలో ఉన్నతవిద్య కొత్త పుంతలు తొక్కుతున్నదని చెప్పారు. 'బాసర ట్రిపుల్ ఐటీపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. ఇక్కడి సమస్యల పరిష్కారానికి రూ.25 కోట్లు అవసరమైతే.. రూ.27కోట్లు మంజూరు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది. మేం గతంలో చెప్పిన విధంగానే బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు 2,200 ల్యాప్‌టాప్‌లను అందిస్తున్నాం. ట్రిపుల్‌ఐటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ పరిష్కరించాం. ఒక్క మెస్ సమస్య మాత్రమే మిగిలి ఉన్నది. త్వరలోనే దానిని కూడా పరిష్కరించి విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనాన్ని అందిస్తాం' అని కేటీఆర్ స్పష్టంచేశారు.

## సిటీ పోలీసింగ్ మరింత బలోపేతం

- 3 కమిషనరేట్ల పరిధిలో అదనంగా 3965 పోస్టులు
- నార్కోటిక్స్, సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపేలా
- ప్రత్యేక విభాగాల పటిష్టతకు అదనపు సిబ్బంది



నగర పోలీసు విభాగాన్ని మరింత పటిష్టం చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధిలో ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసి అందుకు అనుగుణంగా 3965 పోస్టులను భర్తీ చేసేందుకు శనివారం కేబినెట్ ఆమోదం తెలిపింది.మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ స్టేట్ లెవల్ నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో, సైబర్ నేరాల నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన తెలంగాణ స్టేట్ లెవల్ సైబర్ సేఫ్టీ బ్యూరోతో పాటు రాష్ట్ర స్థాయి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లను మరింత పటిష్ట పరిచేందుకు ఈ 3 విభాగాల్లో 884 పోస్టులను కేటాయించారు. వీటితో పాటు 3 కమిషనరేట్లకు కలిపి జాయింట్ కమిషనర్ స్థాయి నుంచి కానిస్టేబుల్ వరకు అదనంగా 2648 పోస్టులు ఇచ్చారు. ఇంటెలిజన్స్ విభాగంలో 105, మినిస్టీరియల్ విభాగంలో 138, ఇతర విభాగాల్లో 190 సహా మొత్తం 3965 పోస్టులను భర్తీ చేయనున్నారు.





## మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ముడిగా ఎర్రన్న యాదవ్ కు పితృవియోగం....

**పరామర్శించిన చండూరు మున్సిపల్ చైర్పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న...**

నల్లగొండ జిల్లా వార్త మిర్రర్.: చండూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ముడిగ ఎర్రయ్య తండ్రి ముడిగా లింగయ్య యాదవ్ అనారోగ్యంతో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న చండూరు మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తండ్రి ముడిగా లింగయ్య యాదవ్ గారు నిన్న అకాల మరణం చెందడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న లిచండూరు మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న అక్కడికి వెళ్లి పూలమాలవేసి నివాళులర్పించారు మరియు కుటుంబ సభ్యులను పరామర్శించారు . వారి వెంట టిఆర్ఎస్ జిల్లా నాయకులు గంజి వెంకటేశం , పున్న సైదులు , చొప్పరి వెంకన్న తదితరులు

## ప్రజాగోస - బీజేపీ భరోసాయాత్ర ....


**బైక్ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈటల రాజేందర్....**



నల్లగొండ జిల్లా వార్త మిర్: పానగల్లు లోని పచ్చల సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటెల రాజేందర్. అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాధగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజా గోస బీజేపీ భరోసా యాత్రలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించే బైక్ ర్యాలీ ప్రారంభించిన ఈటెల రాజేందర్.తర్వాత మీడియాతో మాట్లాడిన ఈటెల. కేసీఆర్ ప్రభుత్వం 2018 ఎన్నికల సందర్భంగా అనేక హామీలు ఇచ్చి ఆ హామీలు నెరవేర్చకుండా ప్రతిపక్ష పార్టీల మీద దాడులు చేస్తూ సమస్యల పరిష్కారాన్ని పక్క దోవ పట్టిస్తుంది అని టిఆర్ఎస్ ప్రభుత్వం పై దుమ్ము ఎత్తిపోసారు కేసీఆర్ ఎన్ని అబద్ధపు మాటలు చెప్పిన ఆయన మాటలు నమ్మే పరిస్థితి లేదు అని అన్నారు ఈ రాష్ట్రాన్ని సక్కదిద్దే సత్తా ఆయనకు లేదు గాని దేశాన్ని బాగు చేస్తా అంటుండు.సురక్షితంగా సుభిక్షంగా పాలించే సత్తా భారతీయ జనతా పార్టీకి మాత్రమే ఉందని గుజరాత్ ఎన్నికలు మరోసారి నిరూపించాయి అని ఈటెల పేర్కొన్నారు తెలంగాణలో సమస్యల పరిష్కారం కావాలంటే ప్రత్యామ్నాయ పార్టీగా బిజెపికి మాత్రమే సాధ్యం అని అన్నారు.మునుగోడులో వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన, వేలాది హామీలు ఇచ్చిన, చావుతప్పి కన్నులొట్ట బోయి గెలిచామనిపించుకున్నారు అని విమర్శించారు. కానీ అక్కడ మాత్రం ధర్మమే గెలిచింది రాజగోపాల్ రెడ్డి మాత్రమే గెలిచారు అని తెలంగాణ రాష్ట్రంలో ఎగిరేది కాషాయ జెండా మాత్రమే అని అన్నారు. నల్గొండ జిల్లాలో గ్రామ గ్రామానికి ప్రజా భరోసా యాత్ర ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం అని ఈటెల చెప్పారు. కెసిఆర్ కి తెలంగాణ ప్రజానీకానికి బంధం దిగిపోయింది అని తెలంగాణ పదాన్ని రద్దు చేసుకుని బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసుకుంటున్నారు,బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసినప్పుడే కెసిఆర్ కి తెలంగాణ కి బంధం తెగిపోయింది అని ఈటెల ఎద్దేవా చేశారు.టిఆర్ఎస్ పార్టీ నీ సజ్జల రామకృష్ణారెడ్డి కూడబలుక్కొని మళ్లీ తెలంగాణ సెంటిమెంటును లేవనెత్తుతున్నారు అని దీన్ని ఎవరూ నమ్మరు ప్రజలు తిప్పి కొడతారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్ రెడ్డి ,బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగొని శ్రీనివాస్ గౌడ్,బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూధన్ రెడ్డి,బిజెపి జిల్లా ఇంఛార్జి ఆర్ ప్రదీప్ కుమార్,బిజెపి నల్గొండ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్ రెడ్డి,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దాశోజు యాదగిరా చారి,బిజెపి జిల్లా కార్యదర్శి పోతేపాక లింఘస్వామి,బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ పాలకూరి రవి గౌడ్,నల్గొండ అసెంబ్లీ కన్వీనర్ దాయమ్ భూపాల్ రెడ్డి,బిజెపి పట్టణ అద్యక్షులు మోరి శెట్టి నాగేశ్వర రావు,దాసరి వెంకన్న,కట్ట వెంకట్ రెడ్డి,చర్లపల్లి గణేష్,ఆవుల మధు,మరియు మండల అధ్యక్షులు వివిధ మోర్చాలా నాయకులు పాల్గొన్నారు.

## తిప్పర్తి మండల పరిధిలోని రాజు పేట గ్రామంలో ప్రజా గోస బిజెపి భరోసా బైక్ ర్యాలీ....

**యాత్ర ప్రముఖ్ బిజెపి రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్..**



నల్లగొండ జిల్లా వార్త మిర్రర్: నరేంద్ర మోడీ సర్కార్ రాష్ట్రంలో రావాల్సిన అవసరం వుంది అని బిజెపి రాష్ట్ర నాయకులు మరియు ప్రజా గోస, బిజెపి భరోసా బైక్ ర్యాలీ యాత్ర ప్రముఖ్ వీరెల్లి చంద్రశేఖర్ అన్నారు బడుగు బలహీన వర్గాలకు కొరకు మా మోడీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుంది అని, కరోనా సమయం లో దేశ ప్రజలందరికీ కరోనా వ్యాక్సిన్ ఫ్రీగా ఇచ్చిన ఘనత నరేంద్ర మోడి సర్కారు దే అని, నా అక్క ,చెల్లెళ్ళు వంట చేస్తుంటే పొగ తో కంట నీరు పెట్టకూడదు అని గ్రహించి ఉజ్వాల యోజన పథకం కింద ప్రతి ఇంటింటికీ ఉచితంగా అందించిన ఘనత మా మోడీ సర్కార్ కి దక్కింది అని,కరోనా సమయం లో ప్రతి ఒక్కరికీ అదనంగా ఆరు కేజీల బియ్యం ,మరియు ప్రతి కుటుంబానికి 500 రూపాయల చొప్పున బ్యాంక్ ఖాతాలో వేసిన ఘనత మోడీ సర్కారు దే అని చంద్రశేఖర్ అన్నారు కెసిఆర్ కళ్ళ బొల్లి మాటలతో మరో సారి మోసం చేసే దిశగా కుట్రలు చేస్తున్నారు అని ఆలాంటి వాటికి గురి కాకుండా మీరు బిజెపి పార్టీకి అవకాశం ఇవ్వాలని రాజుపేట గ్రామ ప్రజలను వీరెల్లి చంద్రశేఖర్ కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాధగోని శ్రీనివాస్ గౌడ్ నల్లగొండ జిల్లా బిజెపి మీడియా కన్వీనర్ పాలకూరి రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బీసీ రాజ్యాధికార సమితి జెండా,ఎజెండా ఆవిష్కరణ ..

- **బీసీలకు ఆత్మగౌరవ భవనాలతో బాటు ప్రగతి భవన్ కూడా కావాలి..**
- **దాసు సురేశ్ - కన్వీనర్ బీసీ రాజ్యాధికార సమితి**




నల్లగొండ జిల్లా వార్త మిర్రర్: 75 ఏళ్లుగా దేశంలో, రాష్ట్రంలో అధికారానికి దూరంగా ఉంచబడుతున్న వర్గాలను అధికారానికి చేరువ చేయడానికి అవసరమైన అంశాలతో కూడిన కరపత్రం,జండా,ఎజెండాలను సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నందు బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ దాసు సురేశ్ బీసీ ముఖ్య నాయకుల సమక్షంలో ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమానికి వివిధ సామాజిక వర్గాల నాయకులు, ఉద్యోగులు , న్యాయవాదులు , విద్యార్థులు హాజరయ్యారు.త్వరలో బీసీ వర్గాలను రాజకీయంగా చైతన్యవంతం చేస్తూ బీసీలను బలమైన ప్రాతినిధ్య నియోజక వర్గాల వారీగా ఏకీకృతం చేయడానికి క్షేత్ర స్థాయిలో నిర్వహించబోయే పలు కార్యక్రమాలలో అన్ని కుల సంఘాలను , సహకార సంఘాలను , విద్యార్థి నాయకులు , కార్మిక కర్షక మహిళా బీసీ ఉద్యోగులు ,జర్నలిస్టు నాయకులు,సబ్బండ వర్గాలను మమేకం చేసి బీసీ ల సంస్కృతి సంప్రదాయాలు ఆచారాలు నమ్మకాలను ద్విగుణీకృతం చేస్తూ అధికారానికి చేరువ అవుతామనీ దాసు సురేష్ అన్నారు.తెలంగాణ ముసుగులో దొరల శకం ముగిసింది అని కేవలం రాజకీయ అవకాశాల కోసం తెలంగాణ వాదాన్ని అడ్డు పెట్టుకొని 8 ఏళ్ళు అధికారాన్ని చలాయించి నాడు టీఆర్ఎస్ అని నేడు బీఆర్ఎస్ ను నడుపుతున్నాడు కేసీఆర్ అని అన్నారు. తెలంగాణా ప్రజలు సిగ్గుతో తలదించుకునే స్థాయికి చేర్చి వారి ఆత్మాభిమానాన్ని దెబ్బ తీసిన కేసీఆర్ కుట్రలను ముందే గమనించిన కొండా లక్ష్మణ్ బాపూజీ , అందుకే బాపూజీ జలదృశ్యం నుండి కేసీఆర్ ను తన్ని తరిమేసింది అని అన్నారు. అన్నదమ్ములులాగా కలిసి విడిపోదామని ఆంధ్ర, తెలంగాణ నాయకులకు బాపూజీ పిలుపు నిచ్చారు. ఒప్పుకున్న లగడపాటి , సమావేశానికి హాజరు అయ్యారు కాని విజయ శాంతి, కేసీఆర్ .. ( విజయ శాంతి ని హాజరు కాకుండా కేసీఆర్ ఆపాడు ) .సమస్య పరిష్కృతమవుతుందని తెలిసినా ఈ సమస్యనే అవకాశంగా వాడుకొని అధికారం లోకి రావాలనే ధూర్త ఆలోచనతో కేసీఆర్ హింసావాదాన్ని ఎంచుకొని 1200 మంది అమాయకులను తన రాజకీయ స్వార్థం కోసం బలి చేసాడన్నారు అని ప్రతీ సందర్భంలో తెలంగాణా యువకులను రెచ్చగొట్టాడు,కానీ శాంతి యుతంగా సమస్యను పరిష్కరించే మార్గాలను అన్వేషించలేదు,కారణం .. అధికార దాహం అని సురేశ్ అన్నారు నీళ్లు నిధులు నియామకాలు ఎంతదూరమొచ్చే , 8 ఏళ్లుగా ఒక్క గ్రూప్ 1 నోటిఫికేషన్ వెయ్యలేక పోయాడు, కేసీఆర్ నిర్ణయాలతో కేవలం కొంతమంది బకాసురులకే లబ్ది జరిగింది తెలంగాణ లో కేవలం రెండే క్లాసులు .. ఉన్నోళ్లు ., లేనోళ్ళు .. సంక్షేమాన్ని సమాధి చేసిన కేసీఆర్, కెసిఆర్ ముసుగును ముందే గమనించిన బాపూజీ, అందుకే జలదృశ్యం నుండి గెంటివేత అక్కసుతో బాపూజీ అంత్యక్రియలకు దూరంగా ఉన్నాడు అని, బాపూజీ సామాజిక వర్గాన్ని అందుకే అణగదొక్కిండు అని దాసు సురేష్ అన్నారు పత్రికా సమావేశంలో దాసు సురేష్ కొన్ని నిర్ణయాలను సూచించాడు . అవితెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని ఎనిమిది ఏళ్లు తాకట్టు పెట్టిన కేసీఆర్ అని,

బీసీలు రాజ్యమేలుతేనే పేదల బతుకులు మారే దేశం బాగుపడుతుంది అని,

బలమైన బీసీ ప్రాతితిధ్య కైవసం చేసుకుంటాము అని,బీసీల ఓట్లపై అన్ని రాజకీయ పార్టీలకు అనివార్యత ఏర్పాటు చేస్తాం అని,గడిచిన 8 ఏళ్ల తెలంగాణ ప్రభుత్వ పాలనలో బీసీలు మునుపెన్నడు లేనంతగా నష్టపోయారు అని దాసు సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక సభ్యులు వి జి ఆర్ నారగోని, దొంత ఆనందం, బోనం ఊర్మిళ కోర్ కమిటీ సభ్యులు చాపర్తి కుమార్ గాడ్గే బొమ్మ నరేందర్ ,లింగాల హరీష్ గౌడ్ ,తలకొక్కుల శ్రీశైలం, ఉద్యోగుల కమిటీ సీనియర్ నాయకులు కొండా యాదగిరి, న్యాయవాదుల కమిటీ సభ్యులు వంశీకృష్ణ ,మహిళా కమిటీ సభ్యులు మట్ట జయంతి గౌడ్, రమాదేవి సిటీ కమిటీ సభ్యులు మంద వెంకటస్వామి, శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం అనేక కుంభకోణాల తో ప్రజలను నయవంచన కు గురి చేస్తుంది....

**బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాధగోని శ్రీనివాస్ గౌడ్ ఆరోపణ....**

నల్లగొండ జిల్లా వార్తా మిర్రర్: ప్రజా గోస బిజెపి భరోసా రెండవ రోజు బైక్ ర్యాలీ లో భాగంగా మాడుగుల పల్లి మండల కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించి న బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాధగోని శ్రీనివాస్ గౌడ్. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కెసిఆర్ కుటుంబ పాలన తో తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకొని అప్పుల పాలు చేశారు అని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. తెలంగాణలో అనేకమైన హామీలు ఇచ్చి వాటిని తుంగలో తొక్కారు అని 9వేల డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తా అని టిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం 9 ఇండ్లు అయిన కట్టిచ్చిందాఅని అడుగుతున్నాను అని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఎనమిది సంవత్సరాలు అవుతుంది మాడుగుల పల్లి మండలం ఏర్పడి కానీ నేటికీ ఒక్క ప్రభుత్వ కార్యాలయం కట్టలేదు అని దళితులకు మూడెకరాల భూమి అన్నావు, దళితులకు దళిత బంధు అన్నావు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అని చెప్పావూ, కానీ ఎక్కడ కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు అని అన్నారు.కెసిఆర్ ఫామ్ హౌస్ లో పడుకుంటాడు మరి మీకెందుకు సోయి లేదు అని నల్లగొడ జిల్లాకు సంబంధించిన తెరాస నాయకులను అడుగుతున్నాను అని అన్నారు. తెలంగాణలో మద్యం మీద 42 వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది మరి ఈ సొమ్మంతా



ఎక్కడపోతుంది అని అడుగుతున్నాను అని ప్రభుత్వాన్ని నిలదీశారు. పంజాబ్ లో చనిపోయిన రైతులకు డబ్బులు ఇస్తావు మరి తెలంగాణ రైతులకు ఎందుకు ఇవ్వవు అని అడుగుతున్నాను , కేంద్రం ఇస్తున్న నిధులతోనే గ్రామాలలో అభివృద్ధి జరుగుతుంది అని అన్నారు బండి సంజయ్ నాయకత్వ ము లో పోరాటం చేస్తున్నాము అని అన్నారు. ఆయనతోపాటు బిజెపి రాష్ట్ర నాయకులు ప్రజాగోష యాత్ర ప్రముఖ వీరెల్లి చంద్రశేఖర్, బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్ రెడ్డి ,నూకల వెంకటనారాయణ రెడ్డి, పోతేపాక సాంబయ్య, బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ పాలకూరి రవి గౌడ్, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి ,నల్లగొండ పట్టణ కౌన్సిలర్లు మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి లు వివిధ మోర్ఛల నాయకులు పాల్గొన్నారు

# వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం:బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ

వార్త మిర్రర్ పెబ్బేరు: వచ్చే ఎన్నికల్లో రాష్టంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే రాష్టం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ అన్నారు.శనివారం పెబ్బేరు మండలంలోని పాతపల్లి గ్రామంలో మండల బీజేపీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా పార్టీ నాయకులు ఆయనను సన్మానించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ మాట్లాడుతూ.. గడిచిన నాలుగేండ్లలో ఒక్క అభివృద్ధి పని జరుగలేదని అన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికే గ్రామాలలో సమావేశాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజా సమస్యలు పట్టని ఈ అసమర్థ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గద్దె దించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నేరుగా గ్రామపంచాయతీకి నిధులు జమ చేస్తున్నదని చెప్పారు. గ్రామాల్లో వీధి లైట్లు, వైకుంఠధామాలు, మరుగుదొడ్లు, రైతు వేదిక భవనాలతో ఇతరత్రా అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వమే నిధులను మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భగవంతు యాదవ్,బీజేపీ జిల్లా అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్,జిల్లా ఓబీసీ అధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్,జిల్లా కిషన్ మోర్చా వెంకట్రాంరెడ్డి,మోర్చా ప్రధాన కార్యదర్శి మండల



ఉపాధ్యక్షులు దేవేందర్ నాయుడు, ప్రకాష్ శెట్టి,మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రాములు,మండల ప్రధాన కార్యదర్శులు నాగరాజు యాదవ్,మొగలి రఘు, జిల్లా కిషన్ మోర్చా కార్యవర్గ సభ్యులు బాలరాం యాదవ్,మండల యువ మోర్చా అధ్యక్షుడు కుబేరు,మండల కార్యదర్శి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు

## దేశ రాజకీయాలలో కేసీఆర్ నేతృత్వంలో బిఆర్ఎస్ నూతన శకానికి నాంది ...తీగల



రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్: ఈరోజు మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు భారత రాష్ట్ర సమితి (బి ఆర్ఎస్ ) పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి తొ కలిసి శుభాకాంక్షలు తెలిపిన రంగారెడ్డి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ కప్పాడి పాండురంగారెడ్డి ఉద్యమ నాయకులు సంతోష్ వెంకటరామిరెడ్డి హనుమంత రెడ్డి సత్యనారాయణ లింగా రెడ్డి ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ 14 సంవత్సరాలు అనేక పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని రెండుసార్లు టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు బాటలు వేసి అదేవిధంగా తెలంగాణ బాటలోనే భారతదేశాన్ని కూడా ముందుకు నడిపించాలని ఈరోజు భారత రాష్ట్ర సమితిగా ఆవిర్భవించి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి బయలుదేరుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు శుభాకాంక్షలుతెలియజేసారు

## గర్భిణీలకు ప్రభుత్వం అండ

**తాజ్పూర్ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష**



యాదాద్రి వార్త మిర్రర్ : మహిళల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుంది కేసీఆర్ కిట్టు విప్లవాత్మకమైన మార్పు తీసుకురావడంతో అదే స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం గర్భిణీలకు పౌష్టికాహార కిట్లు ప్రభుత్వం అందజేయనుందని అన్నారు తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య పరిరక్షణలో ఇది మరో ముందడుగు అని అన్నారు ఈ పథకం గర్భిణీలకు వరం లాంటిది వారిలో పౌష్టికాహార లోపాలను తగ్గించి ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిచ్చేందుకు ఇది దోహదపడుతుందని ప్రోటీన్లు విటమిన్లు ఖనిజ లవణాలతో కూడిన కిట్లు ఎంతో ఉపయోగపడతాయని వీటితో పౌష్టికాహార లోపం నివారణే కాకుండా మాతా శిశు మరణాలను నియంత్రించవచ్చు బిడ్డ కడుపులో ఉన్నప్పుడు కెసిఆర్ పోస్టికాహార కిట్టు బిడ్డ పుట్టిన తర్వాత కేసీఆర్ కిట్టు అందిస్తూ గర్భిణీలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు

## టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు పట్ల హర్షం

**సికీలా మెట్ల శ్రీహరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు**



యాదాద్రి వర్త మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సికీలా మెట్ల శ్రీహరి మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ ఉద్యమం కోసం తెలంగాణ రాష్ట్ర సమితిగా ఆవిర్భవించి గమ్యాన్ని ముద్దాడి నేడు సమాఖ్య స్ఫూర్తితో దేశ సమాఖ్యతకై భారత రాష్ట్ర సమితిగా అధినేత కేసిఆర్ సారథ్యంలో బిఆర్ఎస్ ముందుకు వెళుతుంది తెలంగాణలోని సంక్షేమ పథకాలని దేశవ్యాప్తంగా అమలు కావాలని దేశ ప్రజల కోరికను కేసీఆర్ టిఆర్ఎస్ తో నెరవేరుస్తారని అన్నారు

## అయ్యప్ప పడిపూజ మహోత్సవంలో అందెల శ్రీరాములు



మహేశ్వరం నియోజకవర్గంలో పలుచోట్ల జరిగిన అయ్యప్ప పడిపూజ మహోత్సవంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. కందుకూరు మండలం గూడూరు గ్రామంలో జరిగిన పదునెట్టంబడి మహాపూజలో పాల్గొన్నారు. 18వ మెట్టు మల్లేష్ గురుస్వామి నిర్వహించిన అయ్యప్ప పడిపూజలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అంతకు ముందు ఆదిభట్లలో జరిగిన రామిడి ప్రభాకర్ రెడ్డి పడిపూజలో పాల్గొన్నారు అందెల శ్రీరాములు యాదవ్. ఈ పూజ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి కందుకూరు మండల అధ్యక్షులు అశోక్ గౌడ్ మాజీ అధ్యక్షులు సర్పంచ్ సాధ మల్లారెడ్డి అమరేందర్ రెడ్డి శ్రీనివాస్ జంగారెడ్డి సత్యనారాయణరెడ్డి సామ సురేందర్ రెడ్డి సహా బీజేపీ బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ చికెన్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న : వంగ మధుసూదన్ రెడ్డి



రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రం: ఈరోజు చంపాపేట్ డివిజన్ పరిధిలో చంపాపేట్ పోచమ్మ టెంపుల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ చికెన్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిలుగా హాజరై రిబ్బన్ కట్ చేసి షాప్ ను ప్రారంభించిన వంగ మధుసూదన్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న చంపపేట్ డివిజన అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు యోగిరాజ్ అనిల్ అంజి రామాంజి మరియు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మానవ హక్కుల పరిరక్షణ దినోత్సవం

అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 10: రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సిపాలిటీ పరిధి లో భారతదేశ ప్రజలందరికీ అంతర్జాతీయ మానవ హక్కుల శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్ర మరియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆమనగల్ పట్టణం బి.ఎన్.ఆర్ గార్డెన్లో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డా" బొల్లు మహేందర్, వైస్ చైర్మన్ విజయ్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను తీర్చడంలో ఐ హెచ్ ఆర్ ఏ కార్యకర్తలు ఎలాంటి లాభాపేక్ష లేకుండా సేవ చేయడానికి ముందుంటారని తెలిపారు క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు తీరాలంటే ఐక్యమత్యంతో కలిసి ఉండాలని రాజ్యాంగబద్ధమైన హక్కుల్ని అడగడంతో పాటు విధుల్ని తెలుసుకొని నిర్వర్తించాలని సూచించారు. మరియు పారదర్శకమైన ఎన్నికలు జరగాలంటే ప్రజల ఆలోచన విధానం మారాలని సూచించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ అడ్వైజర్ రాందాస్, తెలంగాణ స్టేట్ విజిలెన్స్ వైస్ చైర్మన్ మధుబాబు,తెలంగాణ స్టేట్ జాయింట్ సెక్రటరీ పవన్, మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ చైర్మన్ డా. ప్రతాప్ రెడ్డి, జగిత్యాల డిస్ట్రిక్ట్ చైర్మన్ నవీన్ ,గద్వాల డిస్ట్రిక్ట్ చైర్మన్ నాగరాజు ,గండి మైసమ్మ చైర్మన్ రామ్ భూపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు



## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు: సుధీర్ రెడ్డి



ఈ రోజు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హస్తినపురం డివిజన్ కార్పొరేటర్ సుజాత నాయక్ తో కలిసి డివిజన్ పరిధిలోని దాదాపు 11.34 కోట్ల రూపాయలచే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. .ఖాద్రి కాలనీ నందు ఇంటింటికి నల్లా పనులకు 2.20 కోట్లు.సూర్య టౌన్ షిప్ నందు సీ.సీ.రోడ్డు పనులకు ఒక కోటి 24 లక్షలు..బాలాజీ కాలనీ సీ.సీ.రోడ్డు పనులకు 57 లక్షలు నందనవనం హనుమాన్ ఆలయం వద్ద 15.83 లక్షలతో సీ.సీ.రోడ్డు పనులకు..హనుమాన్ నగర్ రోడ్డు నెంబర్.1 నందు సీ.సీ.రోడ్డు పనులకు 31.02 లక్షలు. హుడా భారతీ నందు సీ.సీ.రోడ్డు పనులకు 27.38 లక్షలు..బాలాజీ నగర్ నందు సీ.సీ.రోడ్డు పనులకు 36.50 లక్షలు,.శ్రీ రమణ కాలనీ నందు బీ.టీ.రోడ్డు పనులకు 48.50 లక్షలు..శ్రీ రమణ కాలనీ ఫేస్.2 నందు సీ.సీ.పనులకు 28.38 లక్షలు..సత్యదేవ్ ఎంక్లేవ్ నందు సీ.సీ.మరియు బీ.టీ.రోడ్డు పనులకు 45.96 లక్షలు..దేవకి విల్లాస్ సీ.సీ.రోడ్డు పనులకు 35.50 లక్షలు.12.వెంకటేశ్వర కాలనీ నందు సీ.సీ.రోడ్డు పనులకు 20.40 లక్షలు..గోకుల్ ఎంక్లేవ్ నందు సీ.సీ.రోడ్డు పనులకు 28.52 లక్షలు..అనుపమ నగర్ నందు సీ.సీ.రోడ్డు పనులకు 10.37 లక్షలు..రెడ్డి కాలనీ నందు సీ.సీ.రోడ్డు పనులకు 18 లక్షలు..మల్లికార్జున నగర్ నందు సీ.సీ.రోడ్డు పనులకు 58.16 లక్షలు. అగ్రికల్చర్ కాలనీ నందు బీ.టీ.రోడ్డు పనులకు 98 లక్షలు .పద్మావతి నగర్ కాలనీ నందు సీ.సీ.రోడ్డు పనులకు 25.50 లక్షలు.జయకృష్ణ ఎంక్లేవ్ నందు డ్రైనేజీ నిర్మాణనికి18 లక్షలు..విశ్వేశ్వర ఇంజనీర్స్ కాలనీ నందు సీ.సీ.రోడ్డుకు 78 లక్షలు..బీ.టీ.రోడ్డుకు ఒక కోటి 9 లక్షల రూపాయలకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.బి.నగర్ నియోజకవర్గ అబివృద్దే తన లక్ష్యం అని తెలిపారు.నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు.శివారు ప్రాంతాల్లో ఉన్న ఇండ్ల వారికి కూడా మంచినీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు సత్యంచారి,మహిళా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి,శ్రీనివాస్ యాదవ్,శ్రీనివాస్ నాయక్ చంద్రశేఖర్ రెడ్డి రఘుమరెడ్డి ఈశ్వర్ శివారెడ్డి నాగిరెడ్డి అనిత పల్లం.శ్రీనివాస్ సాయి యాదవ్ చిరు వెంకట్ యాదవ్ మహేష్,చారి సయ్యద్ మరియు జీ.హెచ్.ఎం.సీ. డి.ఈ. కనకయ్య ఏ.ఈ. హేమునాయక్ మరియు పలువురు కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యుల కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి సాధించాలి: ఎమ్మెల్యే



ఉప్పల్,వార్త మిర్రర్,డిసెంబర్09: మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి అన్నారు.టి ఎస్ సి సి డి సి, ప్రొఫ్యాషన్ డిజైనింగ్ ఇన్స్టిట్యూట్,అభయ ఫౌండేషన్,ఆధ్వర్యంలో మల్లాపూర్ బాబూ జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్లో టైలరింగ్ లో ఉచిత శిక్షణ పొందిన 35 మంది ఎస్సీ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లను పంపిణీ చేశారు.ముద్ర లోన్,దళిత బంధు వంటి అవకాశాలను ఉపయోగించుకొని బిజినెస్ మహిళగా ఎదిగి ఎంతో మందికి ఆదర్శం కావాలని ఎమ్మెల్యే తెలిపారు.ఎంతో మంది మహిళలను స్కిల్ మాన్ పవర్ గా తీర్చిదిద్దుతున్నారని ప్రొఫ్యాషన్ డైరెక్టర్ ఉషా ధీరంను ఆయన అభినందించారు.శిక్షణ కాలం లో శిక్షణ ఇచ్చి శిక్షణ అనంతరం ఉద్యోగ నియాకాలలో సహాయ పడుతున్న అభయ ఎన్జీవో సెక్రెటరీ సుచిత్ర రెడ్డి సంస్థ ధన్యవాదాలు తెలియజేశారుఈ సంస్థకు ముందు ముందు కూడా తమ వంతు సహాయ సహకారాలు వుంతాయని కార్పొరేటర్ పన్నల దేవేందర్ రెడ్డి తెలిపారు.అభయ కౌన్సిలర్ అండ్ బిఆర్ఎస్ నేత అనుముల నరసింహారెడ్డి సర్టిఫికెట్ లు అందజేసి మహిళలను అభినందించారు.ఈ కార్యక్రమంలో నాచారం సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్,మల్లాపూర్ బిఆర్ఎస్ నాయకులు పల్ల కిరణ్ కుమార్ రెడ్డి,తాండ వాసుదేవ్ గౌడ్,గరిక సుధాకర్ కాటేపల్లి రవీందర్ రెడ్డి,కాసం మహిపాల్ రెడ్డి,మల్లేష్,టైలరింగ్ ట్రైనర్స్ షకీలా,పావని, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు బిఎల్ఆర్ ట్రస్ట్ కృషి



ఉప్పల్,వార్త మిర్రర్,డిసెంబర్09:ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని పది డివిజన్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఉన్నత ప్రమాణాలు సాధించేందుకు బి ఎల్ ఆర్ ట్రస్ట్ కృషి చేస్తుందని బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, ట్రస్ట్ చైర్మన్ బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శనివారం చిల్కానగర్ డివిజన్ చిల్కానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ట్రస్ట్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బండారి లక్ష్మారెడ్డి గౌరవ వేతనాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉన్న విషయాన్ని ట్రస్ట్ దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ పాఠశాల ల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చేందుకు చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా నియమించి నెల నెల గౌరవ వేతనం ఇస్తున్నామన్నారు.మల్లాపూర్,నాచారం ప్రభుత్వ పాఠశాలలో ఏడుగురు ఉపాధ్యాయులను నియమించి నెలనెలా గౌరవ వేతనాన్ని చెల్లిస్తున్నట్లు వివరించారు. అంతేకాకుండా నియోజకవర్గంలోనీ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉంటే నియామకాలు చేపడతామని,సమస్యలు తన దృష్టి కి తీసుకురావాలని ఆయన కోరారు.అదేవిధంగా ఎంబిబిఎస్ వైద్య విద్యలో సీటు సాధించిన పేద విద్యార్థులను గుర్తించి వారికి ఐదున్నర సంవత్సరాల ఫీజులు సైతం తమ ట్రస్ట్ చెల్లిస్తుందన్నారు.క్రీడలలో ఉత్తమ క్రీడాకారులుగా జాతీయస్థాయిలో రాణిస్తున్న క్రీడాకారులకు అన్ని విధాల ట్రస్ట్ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆది, ఇతర సిబ్బంది, నాయకులు కొండల్ రెడ్డి,జగన్, మహేందర్, యాదగిరి,చింటూ, సుధాకర్,రఫీ,వెంకట్,ఫోటో బాలు,నిరంజ న్,నవీన్, బాబా,సమీర్,నరసింహ, రవి,రాజిరెడ్డి, సుభద్ర,సత్యవతి,కనకతార తదితరులు పాల్గొన్నారు.

## సత్యా ఫిజియథెరపీ క్లినిక్ ప్రారంభించిన కార్పొరేటర్





కాప్రా, వార్త మిర్రర్:మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కృష్ణనగర్ కాలనీలో "సత్యా ఫిజియథెరపీ క్లినిక్" ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ ప్రారంభించారు.అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ ఈ క్లినిక్ నిర్వాహకులు సామాన్య ప్రజలకు సేవా స్ఫూర్తితో తక్కువ ఫీజులతో మంచి చికిత్స అందించాలని సూచించారు. ఫిజియోథెరపీ క్లినిక్ ప్రజల నుండి మంచి ఆదరణ పొంది ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి,ఫిజియథెరపీ డాక్టర్ సత్య భవాని,కాలనీ అసోసియేషన్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్,లయన్స్ క్లబ్ ఆఫ్ కృష్ణానగర్,మైసమ్మ పోచమ్మ టెంపుల్ కమిటీ,మహిళా సంఘం సభ్యులు,హెచ్.పీ కాలనీ గౌడ సంఘం,నాచారం సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన బి ఆర్ ఎస్ పార్టీ ఆఫీస్ పనులను పరిశీలించిన అమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్

అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 10: రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సిపాలిటీలో ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న నూతన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం మరమ్మత్తుల పనులను దగ్గర ఉండి పరిశీలించిన్న అమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్.అతి త్వరలో నూతన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం జరగనున్నది. ఈకార్యక్రమం లో చుక్క నిరంజన్,రూపం వెంకట్ రెడ్డి, ఆలేటి నారాయణ, భీమయ్య, నరేందర్, అల్లాజీ, సాయిలు, రమేష్,శ్రవణ్, జంతుక గిరి తదితరులు పాల్గొన్నారు

## ప్రమాద బీమా 2.00.000 రూపాయల చెక్కును అందించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 10: నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామానికి చెందిన యాదమ్మ ఇటీవలే పరమపదించారు వారికి టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున ప్రమాద బీమా ద్వారా మంజూరైన 2,00,000 చెక్కును వారి భర్త మైభు యాదవ్ కి అందచేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో వెల్దండ మరియు కల్వకుర్తి మండలాల ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ శాఖ మంత్రి నీ కలిసిన జెడ్పీటీసీ పి ఏ సీ ఎస్ చైర్మన్

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 10: రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్, కడ్తాల్ ఉమ్మడి మండలాల పిఏసిఎస్ ప్రైమరీ అగ్రికల్చర్ సబ్ కౌంటర్ కు గోదాంలో అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డికి జడ్పీటీసీ దశరథ్ నాయక్ తో కలిసి డీసీసీబీ డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా వినతిపత్రం అందచేశారు.సబ్ కౌంటర్ గోదాంకు గతంలో 2ఎకరాల స్థలం కేటాయించారని, రైతుల సంక్షేమం కోసము నిధులు మంజూరు చేయాలని వినతి పత్రంలో కోరారు.మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్కాల్ పహాడ్ ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, మాడ్గుల కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# బాసర 5వ స్నాతకోత్సవంలో విద్యార్థులకు పట్టాలు అందజేసిన రాష్ట్ర మంత్రులు

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్: రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ -బాసర 5వ స్నాతకోత్సవంలో మంత్రి కేటీఆర్ తన మంత్రివర్గ సహచరులు సబితా ఇంద్రారెడ్డి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిలతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు పట్టాలు ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బంగారు పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు తెలంగాణ ప్రభుత్వం పేర్కొన్న విధంగా సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఉన్నత విద్యా పర్యావరణ వ్యవస్థను పటిష్టం చేస్తున్నామని సమీప భవిష్యత్తులో అపారమైన అవకాశాలను అందించే 3డీలు - డిజిటైజేషన్ డీకార్బనైజేషన్ మరియు వికేంద్రీకరణపై దృష్టి పెట్టాలని గ్రాడ్యుయేషన్ విద్యార్థులను మంత్రి కోరారు ఈ సందర్భంగా విద్యార్థులు చదువుతున్నప్పుడు పారిశ్రామికంగా ఎక్స్‌పోజర్ అయ్యేలా ప్రాక్టీస్ స్కూల్ లేదా అప్రెంటిస్‌షిప్ మోడల్‌ను ప్రవేశపెట్టాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని అభ్యర్థించారు. టీ-హబ్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ - రిచ్ సౌకర్యాలను ఉపయోగించుకోవాలని విద్యార్థులు ఒక ఆలోచనతో నడవడానికి మరియు ఉత్పత్తితో బయటికి వెళ్లాలని కోరారు. మంత్రి కేటీఆర్ సెప్టెంబరు, 2022లోఆర్ జి యూ కె టి - బాసర విద్యార్థులకు చేసిన



వాగ్దానాలను నిలబెట్టుకున్నారు. తన క్యాబినెట్ సహచర మంత్రులతో కలిసి ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులకు లాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. విద్యార్థులకు దాదాపు 2,200 ల్యాప్‌టాప్‌లు 1,500 డెస్క్‌టాప్‌లు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లొ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 10: రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సిపాలిటీ పరిధిలో ఆమనగల్ మాజీ సర్పంచ్ గుజ్జారి పెద్దయ్యా మరణించిన వార్త తెలుసుకొని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్. కొండల్ యాదవ్. రమేష్ నాయక్. తిరుపతి. రాహుల్ నాయక్. సురేందర్ రెడ్డి. అభినెయ్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. సత్యం. తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి చల్లా వంశీ చందర్ రెడ్డి సతీమణి అశ్లేష రెడ్డి


కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్



తల్లకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 10: రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవావేడుకలో ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్ రెడ్డి సతీమణి ఆశ్లేష రెడ్డి పాల్గొనడం జరిగిందిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి కల్వకుర్తి సోషల్ మీడియా ఇంచార్జి అజీమ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ వెంకటేష్, శ్రీనివాస చారి,సుదర్శన్ రెడ్డి,ఆరిఫ్, వెంకటేష్, బాలకృష్ణ, జంగయ్య ప్రవీణ్ రెడ్డి సుదర్శన్ రాజు శివ రమేష్ నాయక్ రాజు గణేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి కార్యకర్త కు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది

చనిపోయిన కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి 2 లక్షల చెక్కను అందించిన జవహర్ లాల్ మంచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ చల్లా ఆశ్లేషా రెడ్డి



కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 10:నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ప్రతి కార్యకర్త అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది అని చల్లా ఆశ్లేషా రెడ్డి అన్నారు. కల్వకుర్తి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త పోతుగంటి రాజేష్ ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ చేసిన డిజిటల్ సభ్యత్వ నమోదు లో సభ్యత్వం ఉన్నందున 2 లక్షల పార్టీ ఇన్సూరెన్స్ చెక్ ని శని వారం కల్వకుర్తి లో ప్రభుత్వ అతిథి గృహం లో మాజీ శాసనసభ్యులు, ఎఐసిసి కార్యదర్శి వంశీచంద్ రెడ్డి సతీమణి , జవహర్ బాల్ మంచ్ స్టేట్ కోఆర్డినేటర్ చల్లా ఆశ్లేషా రెడ్డి రాజేష్ భార్య జ్యోతికి అందజేసారు. మృతిడి కి 3 ఆడపిల్లలు ఉన్నారు. కష్టకాలంలో పార్టీ కుటుంబానికి అండగా ఉన్నందుకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అనిల్ గౌడ్ , బాలరాజు,ముత్యాల్ రెడ్డి, జంగయ్య గౌడ్ ఇస్తారి , రవి,రమేష్ , సంతోష్ , సుదర్శన్, ఐలేన్ , కిరణ్ , మహమ్మద్, మాలిక్ , అయూబ్ ,అనిల్ కుమార్, సత్యం పాల్గొన్నారు

## తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి

టీ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి



సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్:తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని టి పి సి సి ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ పేద బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం కాంగ్రెస్ అనేక సంక్షేమ పథకాలు పెట్టింది అని గుర్తు చేశారు. తెలంగాణలో విద్యార్థుల ఆత్మబలిదానాలు చూడలేక తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే కొనియాడారు. తెలంగాణ ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ తెలంగాణని అప్పుల ఊబిలోకి తీసుకు వెళ్లిందని అన్నారు. టిఆర్ఎస్ చేస్తున్న అవినీతి పాలన సరిపోదు అన్నట్లు బి ఆర్ ఎస్ గా మార్చారని ఎద్దేవా చేశారు. కెసిఆర్ కుటుంబ పాలనకు బి ఆర్ ఎస్ తో చరమగీతం పడుతుందని జోస్యం చెప్పారు. ప్రజలు ఇప్పటికీ కాంగ్రెస్ వైపే ఉన్నారని రాబోయే కాలంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ గా మారిన టిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పే మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని పేర్కొన్నారు. మునుగోడు నియోజకవర్గం తో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకంతో టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని చలమల పేర్కొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరంనకు మంచి స్పందన



దేవరకొండ డిసెంబర్ 10 వార్త మిర్రర్ :::స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ వారు మాక్సివిజన్ శ్రీ మహాలక్ష్మి కంటి వైద్యాశాల హైదరాబాద్ వారు నిర్వహించిన ఉచిత కంటి శిబిరంనకు మంచి స్పందన వస్తోంది అని కార్యదర్శి, క్యాంప్ ఇంచార్జి అంకం చంద్రమౌళి, మహమ్మద్ యూసుఫ్ షరీఫ్ అన్నారు. సుమారుగా శనివారం నాడు 80 మంది పెన్షనర్స్, ఇతరులకు పరీక్షలు నిర్వహించారు. 5 మంది కి ఆపరేషన్ అవసరం కాగా వారిని తమ వెంట హైదరాబాద్ తీసుకెళ్ళారు. వారికి ఆపరేషన్ పూర్తయిన తర్వాత వారిని వారి ప్రాంతాలకు చేరవేరుస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పంగునూరు లింగయ్య, ఆడిటర్ వనం బుచ్చయ్య, ముస్ని వీరయ్య, ప్రభాకర్, పందిరి దామోదర్ రెడ్డి, వనం నర్సింహా, హాస్పిటల్ సిబ్బంది పాలుగోన్నారు.

## రైతుల సంక్షేమం కోసం పార్టీలు పని పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలి: జూలకం



మిర్యాలగూడ వార్త మిర్రర్:ఈనెల 13 నుండి 16 వరకు కేరళ రాష్ట్రంలోని తిరుచూర్ లో అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభలు జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే , రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక సిపిఎం కార్యాలయలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా రైతు సమస్యలపై ఈ మహాసభలో సుదీర్ఘంగా చర్చించనున్నట్లు తెలిపారు. ఈనెల 16న రైతులతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహాసభలో రైతులకు మద్దతు ధర కల్పించాలని, అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సకాలంలో రైతులకు పంట రుణాలు అందే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, ఇప్పటివరకు ఉన్న పంట రుణాలను మాఫీ చేయాలని కోరారు. అన్నం పెట్టే అన్నదాతలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. అతివృష్టి అనావృష్టి జరిగిన సమయంలో పంటల బీమా పథకాన్ని అమలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఆహార ధాన్యాలు నిలువ ఉంచుకునే విధంగా ప్రత్యేక గోదాములు నిర్మించి ఉంచాలని సూచించారు. సమగ్రమైన వ్యవసాయ విధానం కొనసాగించాలని కోరారు. దేశంలో రైతు ఏజెండాపై భారత రాష్ట్ర సమితి పార్టీ ఏర్పడడం పట్ల స్వాగతిస్తున్నట్లు తెలిపారు. నిజాయితీ బాధ్యతగా పనిచేసే నాయకత్వం ఉండాలని, ప్రత్యామ్నాయ విధానాలు అమలు చేయాలని కోరారు. కేరళ రాష్ట్రం మాదిరిగానే రైతులకు బోనస్ ప్రకటించి కౌలు రైతులను గుర్తించి ఆదుకోవాలని కోరారు. రైతుల ఆత్మహత్యలు నివారించే విధంగా పార్టీలు పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి రామ్మూర్తి, పరశురాములు, నాయకులు పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సహకార సంఘాలతో బలోపేతం

ప్రొడ్యూసర్ యూనిట్ మేనేజర్ బత్తిని శ్రీనివాస్,అక్కల రమేష్

అసిస్టెంట్ ప్రొడ్యూసర్ కంపెనీ మేనేజర్‌ల



రేగొండ వార్త మిర్రర్: రైతులందరూసహకార సంఘాలతో సమిష్టి నిర్ణయాలకు అనుగుణంగా సహకార సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ మేనేజర్, బత్తిని శ్రీనివాస్, అక్కల రమేష్ అన్నారు. శనివారం రోజున నారాయణపురం గ్రామంలో మారి స్వచ్ఛంద సేవ సంస్థ, ప్రజ్వల్ ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో నవ చైతన్య సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ. రైతులందరూ సమిష్టి నిర్ణయాల కోసం సహకార సంఘాలను బలోపేతం చేసుకోవాలని అన్నారు, నవ చైతన్య సొసైటీ 8 సంవత్సరాలు కావస్తుంది రైతులందరూ పంటలకు సంబంధించినటువంటి విషయాన్ని పరిజ్ఞానం పెంపొందించుకోవడం కొరకై సహకారం సంఘులు ఎల్లవేళలా తోడ్పడుతుందని అన్నారు , రైతులందరూ సమిష్టిగా ఐక్యతతో ఉండాలని సూచించారు, నూతన పాలకవర్గ సభ్యుడు ఎంపిక: నారాయణపూర్ గ్రామంలో నవచైతన్య పాలకవర్గ సభ్యుడిగా మోటెం మొగిలిని ఏకగ్రీవంగా రైతులు ఎన్నుకున్నారు మోటేం మొగిలి మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్, మారి ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతూ నవ చైతన్య, ప్రజ్వల సొసైటీ వారు తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి ఉండి రైతులకు సహాయసహకారాలు అందిస్తూ కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యకర్త లాంసాని రమాదేవి, మాజీ పాలకవర్గ సభ్యులు కడారి రాజయ్య, కొమురయ్య, మోటం నరసయ్య, మొటేం రవి, మోటం బాబు, శంకరి నర్సింగరావు, రంజిత్ రెడ్డి. తదితరులు రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా బిర్ల అయిలయ్య



యాదాద్రి వార్త మిర్రర్: కాంగ్రెస్ పార్టీకి క్రమశిక్షణ బిర్ల ఆయిలయ్య ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జిగా కొనసాగుతూ ఆలేరు తో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా లో కాంగ్రెస్ని బలోపేతం చేసిన బిర్ల అయిలయ్యకు రాష్ట్ర టిపిసిసి మెంబర్ గా అవకాశం ఇచ్చి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న బిర్ల అయిలయ్యకు తెలంగాణ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీగా అవకాశం దక్కింది ఉమ్మడి నల్లగొండ జిల్లా లో కాంగ్రెస్ ని బలోపేతం చేస్తాడని నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టారని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు

## కాంగ్రెస్ అధిష్టానం కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి మొండి చేయి ?



యాదాద్రి వార్త మిర్రర్: గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీకి కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాలిటిక్స్ పై తాజాగా నేడు ప్రకటించిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కమిటీల్లో కోమటిరెడ్డి కి ప్రాధాన్యత ఇవ్వలేదు ఈ మేరకు అధిష్టానం పై ఏ విధంగా స్పందిస్తారనేది ఆసక్తిగా మారింది వేరే పార్టీలో చిరుతర లేదా అనేది అనుచరుల్లో అయోమయం..?

## మాజీ సర్పంచ్ గుజ్జరీ పెద్దయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్



అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 10: రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సిపాలిటీకి చెందిన మాజీ సర్పంచ్ గుజ్జరి పెద్దయ్య స్వర్గస్తులయ్యారు విషయం తెలుసుకోన్న అమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట. గిరి యాదవ్ భౌతికకయాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈకార్యక్రమంలో చుక్క నిరంజన్,రూపం వెంకట్ రెడ్డి, ఆలేటి నారాయణ, భీమయ్య, నరేందర్, అల్లాజీ, సాయిలు, రమేష్,శ్రవణ్ఉన్నారు

## టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు పట్ల హర్షం

తాజ్పూర్ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వర్త మిర్రర్: తాజ్పూర్ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ ఉద్యమం కోసం తెలంగాణ రాష్ట్ర సమితిగా ఆవిర్భవించి గమ్యాన్ని ముద్దాడి నేడు సమాఖ్య స్ఫూర్తితో దేశ సమాఖ్యతకై భారత రాష్ట్ర సమితిగా అధినేత కేసీఆర్ సారథ్యంలో బిఆర్ఎస్ ముందుకు వెళుతుంది తెలంగాణలోని సంక్షేమ పథకాలని దేశవ్యాప్తంగా అమలు కావాలని దేశ ప్రజల కోరికను కేసీఆర్ టిఆర్ఎస్ తో నెరవేరుస్తారని అన్నారు




## అంబరానంటిన బి.ఆర్.ఎస్ పార్టీ సంబరాలు



ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 10:రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీ గా ప్రకటించినందుకు ఆమనగల్లు బస్టాండ్ చౌరస్తాలో బానసంచ పేల్చి ర్యాలీ నిర్వహించి తదనంతరం సీట్లు పంచుకొని ఘనంగా సంబరాలు జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ నాలపురం శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్, ఆమనగల్ మున్సిపాలిటీ కన్వీనర్ డాక్టర్ పత్య నాయక్.వైస్ ఎంపీపీ జక్కు అనంత రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అర్జున్ రావు.ఎంపిటిసి దోనాదుల కుమార్, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి. కౌన్సిలర్ సోనీ జయరాం నాయక్, కమటం రాధమ్మ వెంకటయ్య ,యూత్ ప్రెసిడెంట్ దేరంగుల వెంకటేష్.ఆమనగల్లు మార్కెట్ డైరెక్టర్లు సుభాష్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు తల్లోజు రామకృష్ణ, ఉప్పల రాములు, యూత్ వింగ్ నాయకులు కొమ్ము ప్రసాద్. విటయిపల్లీ రమేష్, మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ పూసల భాస్కర్. తెలంగాణ ఉద్యమకారుడు రంజిత్ కుమార్. రమేష్ నాయక్ ప్రధాన కార్యదర్శి. పిఎసిఎస్ డైరెక్టర్ ఎనుముల్ల రమేష్, ఎస్టి సెల్ రమేష్ నాయక్, ఎస్సీ సెల్ లంద%శీ% యాదయ్య ,సాయిలు శ్రీను నాయక్, కొమ్ము మహేష్ , జంతుక కిరణ్, మహేష్, వస్పుల జంగయ్య, మైనారిటీ నాయకులు రజాక్ ,సైదులు, సత్యం నరేందర్,మురలి, రైసెల్ మద్దూరి ఆనంద్, పరమేష్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి

### ప్రతి కార్యకర్తకు కుటుంబానికి అండగా ఉంటాను

### టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి



చౌటుప్పల వార్త మిర్రర్: లింగోజిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు కొమ్ము లక్ష్మయ్య కుమారుడు కొమ్ము భూపతి దిశదినకర్మ( ఐదవ రోజు సంతాప సభ) కు విచ్చేసి టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఆపద్బాంధవుడు చల్లమల్ల కృష్ణారెడ్డి విచ్చేసి మొన్న ప్రకటించిన లక్ష రూపాయల ఆర్థిక సహాయము దశ దినకర్మ రోజున కొమ్ము లక్ష్మయ్యకు అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమానికి డిసిసి కార్యదర్శి ఆకుల ఇంద్రసేనారెడ్డి,సమన్వయ కమిటీ సభ్యులు ఊదరి శ్యామ్,ఎన్ ఎస్ యు ఐ మునుగోడు అధ్యక్షులు భార్గవ్,బోయ దేవేందర్,గ్రామ శాఖ అధ్యక్షులు లింగస్వామి యాదవ్,సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డ,ఊదరి పెద్ద బుచ్చయ్య,ఊదిరి చిన్న బుచ్చయ్య,బండమీది ఎల్లయ్య,మండల్ యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ తూర్పునూరి శ్రీకాంత్ గౌడ్,ఎర్రగోని కిష్టయ్య యాదవ్,బాతరాజు యాదయ్య,బండమీది వెంకటేష్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోసి శంకర్ ,ముత్యాల మహేష్,ఉదరి శంకర్,ఊదరి అంజి,మాందోరి నరేష్,ముత్యాల సునీల్,కిరణ్,మట్టపెల్లి శ్రీశైలం,ముత్యాల శేఖర్,బోసి అశోక్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 12 ఏళ్ల లోపు పిల్లలకు రూ.60కే టి24 టికెట్

హైదరాబాద్, వార్త మిర్రర్, డిసెంబర్ 10: 12 ఏళ్ల లోపు బాల,బాలికలకు ఆర్టీసీ శుభవార్త అందించింది. ట్రావెల్ అస్ యు లైక్ (%ూశూ%) టికెట్ టి24 ను 60 రూపాయలకు అందిస్తున్నట్లు గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ యాదగిరి తెలిపారు. గతంలో టి24 పిల్లల కైనా, పెద్దలకైనా ఒకే ధర 100 రూపాయలు ఉండేదని పేర్కొన్నారు.దీంతో తల్లిదండ్రులు టి 24 టికెట్ కొని,పిల్లలకు హాఫ్ టికెట్ తీసుకుంటూ ఆర్టీసీలోని అన్ని సిటీ బస్సులలో ప్రయాణించేవారు.ఇప్పుడు టి24 టికెట్ ధరను తగ్గించడం వల్ల చాలామంది ప్రయాణికులకు మేలు జరుగుతుందని జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తెలిపారు.

## పూజితతో ఫోన్లో మాట్లాడిన బండి సంజయ్



మీర్ పేట్ ,వార్త మిర్రర్, డిసెంబర్ 10: పురుగుల అన్నం పెడుతున్నారని మీర్ పేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన నాలుగో తరగతి విద్యార్థిని పూజితను టీసీ ఇచ్చి పంపుతామని బెదిరించిన పాఠశాల అధికారులపై పోలీసులకు ఇటీవల ఫిర్యాదు చేసింది. ఈ మేరకు బండి సంజయ్ ఆదేశాలతో కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి నేడు పూజితను కలిసి ఫోన్లో సంజయ్ తో మాట్లాడించింది.పూజిత ధైర్యాన్ని బండి కొనియాడారు.ప్రశ్నిస్తున్న గొంతులను ఈ ప్రభుత్వం నొక్కేస్తుందని ఆయన అన్నారు.

# సోనియా జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు రక్తదానం

- సోనియమ్మ చిత్రపటానికి పాలాభిషేకం
- బడంగ్ పేట కార్పొరేషన్ లో ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు



బాలాపూర్, వార్త మిర్రర్ : కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ గారి 76 వ జన్మ దినం సందర్భంగా బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ 26 వ డివిజన్ తిరుమల నగర్ లో మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయ పల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మ దిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేన రెడ్డి , బడంగ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహా రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానుల తో కలసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.సోనియా గాంధీ చిత్ర పటానికి పార్టీ నాయకులు కార్యకర్తలు పాలాభిషేకం చేశారు . అలాగే రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయ పల్లి రాఘవేందర్ రెడ్డి, నవారు మల్లా రెడ్డి, యూత్ కాంగ్రెస్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు సుబాన్ యాదవ్, ఇతర పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, మనోహర్, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగుడెం సంతోష శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవి కాంత్ గౌడ్,పార్టీ నాయకులు ఎల్గ జైహింద్, బంగారు బాబు, నావరు మల్లా రెడ్డి,యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు అమృత నాయుడు, బోయ పల్లి గోవర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఎదుల్ల ప్రతాప్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, రాజీ ఖాన్, రామ్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి,అఫ్జల్ బెగ్, ముత్యాల మధు సుధన్ రెడ్డి, నారాయణ్ రెడ్డి, రంజిత్ ,వెంకట చారి, వి అనిల్, దీక్షిత్ ,రోహిత్ వినోద్ నాయక్, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఘనత సోనియమ్మదే : నవారు మల్లారెడ్డి వందల మంది విద్యార్థులు బలి దానాలు, నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు కార్మికులు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుకోవడం తో, నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలను గుర్తించిన తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కు చర్యలు తీసుకున్నారని బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి అన్నారు. ఓట్ల సీట్ల కోసం కాకుండా నిస్వార్థంగా తెలంగాణ బిల్లు ఆమోదం పొందే విధంగా పార్లమెంట్ లో అందరినీ ఒప్పించి తెలంగాణ ప్రజల కల ను నెరవేర్చిన ఘనత సోనియా గాంధీ గారి కే దక్కుతుందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజకీయ లాభా పేక్షను చూడకుండా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సోనియా గాంధీ చర్యలు తీసుకుంటే, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పాలన జరగడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతోందని, ప్రత్యేక రాష్ట్రంలో ఒకే ఒక్క కుటుంబం బంగారుమయమైందని నవారు మల్లారెడ్డి విమర్శించారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని ఆయన అన్నారు.

# నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియమ్మ

**ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ ఏర్పాటుకు చర్యలు**

**ఏపీలో పార్టీ దెబ్బతింటుందని తెలిసినా... తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించిన తల్లి సోనియమ్మ**

**టీపీసీసీ కార్యదర్శి, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి**



నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలను గౌరవించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు యూపీఏ చైర్మన్ హోదా లో సోనియా గాంధీ చర్యలు తీసుకున్నారని టిపిసిసి కార్యదర్శి, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్లో సోనియాగాంధీ జన్మ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని, జక్కిడి ప్రభాకర్ రెడ్డి రక్తదానం చేశారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలను గౌరవించి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సోనియా గాంధీ చొరవ తీసుకున్నారని తెలిపారు. వందలాది మంది యువకుల బలిదానాలు చూసి, ఒక తల్లిగా చలించిపోయి.. ఆంధ్రప్రదేశ్లో పార్టీ దెబ్బతింటుందని తెలిసిన ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు మొగ్గు చూపారన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవించి తల్లి సోనియమ్మ రాష్ట్రం ఏర్పాటు చేస్తే, స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా పరిపాలన సాగుతోందని జక్కిడి ప్రభాకర్ రెడ్డి విమర్శించారు . ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేసిన తల్లి సోనియా గాంధీ రుణాన్ని తీర్చుకోవలసిన అవసరం ఉందనిఅన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు ఏకమై ప్రజా వ్యతిరేక పాలనను తిప్పికొట్టాలని కోరారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని, తెలంగాణ రాష్ట్రాన్ని తల్లి సోనియాగాంధీ కోరుకున్నట్లుగా అభివృద్ధి పథంలో నడిపిస్తామని జక్కిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు.

# హర్షం వ్యక్తం చేసి బాణాసంచా తో కాంగ్రెస్ నాయకులు..

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన చల్లమల్ల కృష్ణారెడ్డి కి శుభాకాంక్షలు..**



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్: కాంగ్రెస్ పార్టీ జాతీయ అధినేత్రి సోనియా గాంధీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో బాణాసంచా పేల్చి మిఠాయిలు తినిపించుకొని కాంగ్రెస్ నాయకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ సంస్థాన్ నారాయణపురం మండలంలోని మల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన చల్లమల్ల కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అవకాశం ఇవ్వడం చాలా సంతోషం అన్నారు.కాంగ్రెస్ పార్టీ మునుగోడులో బలోపేతానికి ఆయన వెంట మేము కలిసికట్టుగా పనిచేసి మునుగోడే కాదు రాష్ట్రంలో కాంగ్రెస్ దే విజయం సాధించేలా పోరాడుతామని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో సోనియా గాంధీ అడుగుజాడలలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసి కృష్ణారెడ్డి సహకారంతో రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేలా పార్టీకి కట్టుబడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మందుగుల బాలకృష్ణ,ఏపూరి సతీష్,రసమల్ల యాదయ్య,కరంటోత్ ప్రజ్ఞానాయక్, రాచకొండ రమేష్ బాబు,మైలారం రాములు,నేనవత్ లక్ష్మణ్ నాయక్,మహమ్మద్ మూసఖాన్,అందే నరేష్,జక్క నగభూషన్,అడ్డు,మినుగు గోపాల్,అంతటి స్వామి, చింతల లింగస్వామి,దోటి మహేష్, బలుగూరి శివ,నవీన్,చెక్క కిరణ్,గంటిల రాములు,జనగాం సంజీవ, చేరుకుపల్లి శివ తదితరులు పాల్గొన్నారు

## ఇల్లు కాలి పోయిన కుటుంబాన్ని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి: బీఎస్పీ జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజు

పరకాల : వార్త మిర్రర్: మాదారంలో షాట్ సర్క్యూట్ వల్ల ఇల్లు కాలిపోయన సూదమల్ల సమ్మక్క కుటుంబానికి బహుజన సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వారిని పరామర్శించి నిత్యావసర సరుకులను అందించడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజు మాట్లాడుతూ. సమ్మక్క కుటుంబం ఇల్లు కాలి పోవడానికి కేవలం పేదరికమే కారణమన్నారు, తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇస్తానన్న డబుల్ బెడ్ రూమ్ ఇచ్చి ఉంటే ఈ ఇల్లు కాలిపోక పోవునా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, వెంటనే ప్రభుత్వం కుటుంబాన్ని ఆదుకోవాలి, డబుల్ బెడ్ రూమ్ కట్టివ్వాలి, 10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని శనిగరపు రాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ మెంబర్లు కందుకూరి కిషోర్, దరిగి ధన్ రాజ్, పరకాల నియోజకవర్గ ఇంచార్జి పసుల వినయ్, నియోజకవర్గ అధ్యక్షులు ఎల్తూరి శ్రీనివాస్,కర్రె రమేష్, ఓనపాకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన చలమల్ల కృష్ణారెడ్డి

**చౌటుప్పల్ వార్త మిర్రర్:** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రకటించిన టీపీసీసీ కమిటీలో మునుగోడు నియోజకవర్గానికి చెందిన సంస్థాన్ నారాయణపురం మండలం మల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన చలమల్ల కృష్ణారెడ్డి ని టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమించారు ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ సమన్వయ కమిటీ సభ్యులు ఊదరి శ్యామ్ కృష్ణారెడ్డిని కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏదుళ్ల అరవింద్ రెడ్డి,ఎర్రబోతు రంజిత్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జ్ ఊదరి రాజు,ఊదరి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# కిడ్నాప్ అయిన యువతి కథ సుఖాంతం

**6 గంటల్లో ఛేదించిన రాచకొండ పోలీసులు**





రంగా రెడ్డి వార్త మిర్రర్: రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో కలకలం రేపిన దాడి, దంత వైద్య విద్యార్థిని వైశాలి అపహరణ కేసు కథ సుఖాంతమైంది. పోలీసులు కిడ్నాప్ కేసును 6 గంటల్లోనే ఛేదించి యువతిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. సత్వరం స్పందించిన పోలీసులు ప్రత్యేక బృందాలతో కిడ్నాప్ చేసిన వారిలో ప్రధాన నిందితుడు నవీన్ రెడ్డి తో సహా 32 మందిని అరెస్టు చేశారు. పెళ్లి నిశ్చితార్థం రోజున యువతి కిడ్నాప్ ఉద్రిక్తతకు దారితీసింది. ప్రేమించిన అమ్మాయి మరొకరితో పెళ్లికి సిద్ధపడిందని ఆ యువతిని నవీన్ రెడ్డి అపహరించుకుపోయిన సంఘటన రాష్ట్ర రాజధాని శివారు మన్నెగూడలో కలకలం సృష్టించింది. ఆమె ఇంట్లోకి నవీన్ రెడ్డి అనుచరులు దౌర్జన్యంగా ప్రవేశించిన బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. అడ్డుకోబోయిన కుటుంబ సభ్యులు పొరుగు వారిపై కర్రలు, కత్తులతో దాడిచేశారు. శుక్రవారం యువతి తల్లిదండ్రులు బంధువులు జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టారు. కిడ్నాప్ చేసిన యువకుడి టీ దుకాణాన్ని తగులబెట్టారు. పోలీసులు సంఘటన జరిగిన 6 గంటల లోపే రాపిడ్ యాక్షన్ తో అమ్మాయిని రక్షించారు. 32 మంది నిందితులను అరెస్టు చేశారు. నవీన్‌రెడ్డి బృందం కిడ్నాప్ చేసిన యువతిని సంఘటన జరిగిన 6 గంటలలోపే యువతి తల్లిదండ్రులకు ఫోన్ చేయగా ఫోన్ సిగ్నల్ ఆధారంగా రక్షించామని రాచకొండ అదనపు సీపీ సుధీర్‌బాబు శుక్రవారం రాత్రి పొద్దుపోయాక వెల్లడించారు. "ఆమెను భయపెట్టి కిడ్నాప్ చేసి కొట్టడం జరిగిందన్నారు. ఆమె తీవ్రమైన షాక్‌లో ఉందన్నారు. ఇప్పటికే నవీన్ రెడ్డితో సహా 32 మందిని అరెస్టు చేశామని తెలిపారు. శనివారం సాయంత్రం తేరుకున్న దంత వైద్య విద్యార్థి వైశాలి మాట్లాడుతూ నవీన్ రెడ్డి గత కొంతకాలంగా నన్ను చాలా వేధించాడని, నా ఫోటోలు ప్రసారమాంధమాలలో పెట్టడం నన్ను ఇంటి నుంచి వచ్చేయమనడం చాలా బాగా చూసుకుంటాను అనడం ఇలాంటి మాటలతో నన్ను రోజు ఇబ్బంది పెట్టేవాడని ఆమె తెలిపారు. నన్ను కిడ్నాప్ చేసి ముఖం పైన మెడ పైన మ్యాన్ హ్యాండ్లింగ్ చేశారని చాలా ఇబ్బందులకు గురి చేశారని, నా కెరీర్ నాశనం అవుతుందని చెప్పినా వినకుండా నవీన్ రెడ్డితో నాకు పెళ్లి జరిగిందని అబద్ధాలు ఆడుతున్నాడని నవీన్ రెడ్డి తో నాకు పెళ్లి జరగలేదని తగిన రుజువులు నా దగ్గర ఉన్నాయని, నా పేరుతో నామినీ గా కారు కొంటి నాకేం సంబంధమని అన్ని అబద్ధాలేనని స్పష్టం చేసింది. వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం 32 మంది నిందితులను అందరినీ ఇబ్రహీంపట్నం కోర్టులో హాజరు పరిచినట్లు పోలీసులు తెలిపారు.

# ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ శుభాకాంక్షలు

**డిప్యూటీ నేషనల్ మీడియా అడ్మినిస్ట్రేషన్ చీఫ్ (ఎన్ఎన్ హెచ్ఆర్ఎఫ్)డా దుర్గం ప్రభాకర్**



వార్త మిర్రర్ ప్రతినిధి సూర్యాపేట జిల్లా డిసెంబర్ 10: సూర్యాపేట పట్టణ కేంద్రం లోని శాంతినగర్ నందు నేషనల్ నింబిల్ హ్యూమన్ రైట్స్ డిప్యూటీ మీడియా అడ్మినిస్ట్రేషన్ చీఫ్ గా డా దుర్గం ప్రభాకర్ ను నియమించినందుకు నేషనల్ నింబిల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సూర్యాపేట అధ్యక్షులు జాటోత్ రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి డా ముల్లంగి జాకబ్ రాజు పుష్ప గుచ్ఛమందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డా దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచ మానవులందరికి మానవ హక్కులు శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ హక్కులు లేని మనిషి బానిసతో సమానమని మనిషి స్వతంత్రంగా జీవించి తన మనుగడ కాపాడుకోవడానికి హక్కులు సహకరిస్తాయన్నారు. ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ ఎలాంటి వివక్ష లేకుండా సమాన హక్కులతో జీవించాలని ఐక్యరాజ్యసమితి లక్ష్యంగా పెట్టుకుందని ఇందుకోసం 1948 డిసెంబరు 10న పారిస్ వేదికగా సభ్య దేశాలన్నీ ఓ కీలక ఒప్పందంపై సంతకం చేశాయని అప్పటి నుంచి ప్రతి సంవత్సరం మానవహక్కుల దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని మానవ హక్కుల రోజు మానవ హక్కులు అనేవి వ్యక్తి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కుల కోసం ఉద్దేశించినవి. ప్రపంచంలో పౌర, రాజకీయ హక్కులకు సంబంధించి అంతర్జాతీయ ఒప్పందంపై అవగాహన కల్పించడానికి 1948 నుంచి ఏటా డిసెంబర్ 10న 'అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం'నిర్వహించుకుంటున్నామన్నారు. అయితే, 1945లో రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాతే మానవ హక్కుల దినోత్సవం జరపాలన్న ఆలోచన వచ్చిందని శాంతి నెలకొల్పాలన్న ఆకాంక్ష కూడా ఈ ప్రకటనలో ఇమిడి ఉంది. ప్రపంచ యుద్ధం తర్వాత అనేక సోషలిస్టు ప్రజాస్వామ్య దేశాల ఆవిష్కరణ జరిగింది. అయినా వివిధ దేశాల లోపల బయట కూడా మానవ హక్కుల 'హననం' జరుగుతూనే ఉంది. శాస్త్ర, సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిన ఈ ఆధునిక యుగంలోనూ నిరంకుశ పాలకులు, ప్రభుత్వాలు తమ ప్రజల మానవ హక్కులను హరించడం పరిపాటిగా మారిందని ఈ దురాగతాలను అరికట్టి మానవ హక్కుల రక్షణకు 1948 డిసెంబరు 10న ఐక్యరాజ్యసమితి సార్వజనీన మానవ హక్కుల ప్రకటనను ఆమోదించిందని భారత స్వాతంత్ర్య సమర యోధుడు డాక్టర్ హన్స్ జీవరాజ్ మెహతాతో పాటు వివిధ దేశాలు, సైద్ధాంతిక భావజాలాలకు చెందిన మేధావులంతా కలిసి ఈ ప్రకటనను రూపొందించారు. అప్పటి నుంచి ఏటా డిసెంబరు 10 ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల దినోత్సవం జరుపుకుంటున్నాం. ప్రతి ఏటా ఓ అంశాన్ని ప్రాధాన్యంగా తీసుకుని మానవహక్కుల దినోత్సవాన్ని ఐరాస నిర్వహిస్తోంది. ఈ ఏడాది 'అందరికీ గౌరవం, స్వేచ్ఛ, న్యాయం' అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని జరుపుకోనున్నారు. భారత్‌లో మానవహక్కుల పరిరక్షణ చట్టం భారత్‌లో మానవ హక్కుల పరిరక్షణ చట్టాన్ని 1993లో ఆమోదించారు. నాటి ప్రధాని పీవీ నరసింహారావు 1993 అక్టోబర్ 12న మానవ హక్కుల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కమిషన్ చట్టబద్ధమైన, స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థ అయినా రాజ్యాంగబద్ధతలేదు. ఆ తర్వాత ఈ చట్టాన్ని 2006లో సవరించి కొన్ని మార్పులు చేశారు. మానవుడు తన మనుగడను సక్రమంగా సాగించడానికి అనేక హక్కులు తోడ్పడతాయి. మానవుడి జీవనాభివృద్ధికి ఈ హక్కులు దోహదపడతాయి. మానవ హక్కుల పరిరక్షణకు సంబంధిత కమిషన్ బాధ్యత వహిస్తుంది. భూమిపై పుట్టిన ప్రతి మనిషికి స్వతంత్రంగా జీవించేందుకు కొన్ని హక్కులు ఉంటాయి. కానీ అనేక సందర్భాల్లో ఆ హక్కులను ఎవరూ గౌరవించడం లేదు సాటి మనిషిని మనిషిగా కూడా చూడటం లేదు. కొన్ని సందర్భాల్లో సమాజం కూడా ఈ హక్కులను హరిస్తోంది. పరువుహత్య, జాతి వివక్ష హత్య, అత్యాచార ఘటనలు.. ఇలా అనేకరకాల వార్తలు రోజూ మనం చూస్తునే ఉన్నారు. కొంతమంది ఇంకా జాతి, భాష, కులమతాల జాఢ్యాన్ని పట్టుకుని వేలాడుతున్నారు వీటి కారణంగానే మానవ విలువలు అడుగంటిపోతున్నాయి. కొంతమంది సంఘసంస్కర్తల కృషి ఫలితంగా మానవ హక్కులు ఉద్భవించాయి. మనుషుల జీవితాలకు తగిన భద్రత కల్పించేందుకు 1948 డిసెంబర్ 10న ఐక్యరాజ్యసమితి 'విశ్వమానవ హక్కుల ప్రకటన' చేసింది. ఈ కార్యక్రమం లో గుగులోత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేయడానికే బిఆర్ఎస్ గన్నోజు



పరకాల : వార్త మిర్రర్: బిఆర్ఎస్ తో తెలంగాణకు జరిగే మెయిల్ ఏమీ లేదని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పరకాల నియోజకవర్గ టిడిపి ఇంచార్జి గన్నోజు శ్రీనివాసచారి అన్నారు. శనివారం పరకాల పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలను ఎన్నో రకాలుగా మోసం చేసిందని వాటిని నుండి ప్రజలను దారి మళ్ళించడం కోసం బిఆర్ఎస్ పార్టీగా తిరిగి ప్రజల ముందుకు రాబోతుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఉద్యమ పార్టీగా ఉన్న టిఆర్ఎస్ ఈరోజు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించడంతో ప్రజలకు తిరిగి ఏమి చెప్పాలో తెలియని అయోమయ పరిస్థితిలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ తో తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేయడానికి ముందుకు వస్తున్నారని ఆయన మండిపడ్డారు. దళితులకు ఇచ్చిన హామీని ఏ ఒక్కటి నెరవేర్చని ముఖ్యమంత్రి కేసీఆర్ వారికి ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. ప్రధాని మోడీని ఢీకొట్టుతున్నానని ఉద్దేశంతో ఇక్కడ తనను మరోసారి గెలిపించాలని కొత్త ఎత్తుగడను ముఖ్యమంత్రి కేసీఆర్ వేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రజలకు చేసింది ఏమీ లేకపోవడంతో కెసిఆర్ కొత్త ఎత్తులు వేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కొద్ది రోజుల్లో తెలుగుదేశం పార్టీగా తెలంగాణ వ్యాప్తంగా ప్రజా సమస్యల పైన పెద్ద ఎత్తున పోరాటం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. పరకాల నియోజకవర్గం లోని అన్ని మండలాలలో గ్రామాల్లో జనవరి 22 నుండి మీకోసం వస్తున్న గడప గడపకు గన్నోజు అనే కార్యక్రమంతో పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్థానికేతరుడని ఈ ఎన్నికలలో స్థానికులైన నాయకులను గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాల టిడిపి అధ్యక్షులు లక్కం ప్రకాష్ , సంపత్ రెడ్డి రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు , సాంబ రెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షుడు , వీరాంజనేయులు రాష్ట్ర ఉపాధ్యక్షులు , రవీందర్ పల్లె బోయిన వరంగల్ పార్లమెంటు ఉపాధ్యక్షులు , స్వామి , యువత నాయకులు దిలీప్ , రమేష్ , సచిన్ , శివ , వెంకటరెడ్డి రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి , సురేష్ , ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పాదయాత్రకు పర్మిషన్ ఇవ్వాలని నిరాహార దీక్ష చేస్తున్న షర్మిలమ్మను అరెస్టు చేయడం దుర్మార్గం


**ఇందిరాగాంధీ సెంటర్ లో వైయస్సార్ తెలంగాణ పార్టీ రాస్తారోకో ధర్నా**

**వైఎస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు సుతారి శ్రీనివాసరావు,మఱ్ఱి రవీందర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి**



వార్త మిర్రర్ ప్రతినిధిసూర్యాపేట జిల్లా డిసెంబర్ 10: వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో పాదయాత్ర చేయడానికి హైకోర్టు పర్మిషన్ ఇచ్చినా పోలీసులు పర్మిషన్ ఇవ్వకపోవడంతో పోలీసులు పర్మిషన్ ఇవ్వాలని, శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తుండగా పోలీసులు నిరాహార దీక్షను భగ్నం చేసి అరెస్టు చేయడాన్ని వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండిస్తూ అక్రమ అరెస్టుకు నిరసన తెలుపుతూ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఇందిరా గాంధీ సెంటర్ లో సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు, హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ జల్లేపల్లి వెంకటేశ్వర్లు(జేవీఆర్) ఆదేశాల మేరకు హుజూర్ నగర్ మండల అధ్యక్షులు సుతారి శ్రీనివాసరావు, మండల రైతు సంఘం అధ్యక్షుడు మఱ్రి రవీందర్ రెడ్డి,ల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుతారి శ్రీనివాసరావు, మండల రైతు సంఘం అధ్యక్షుడు మఱ్రి రవీందర్ రెడ్డి,వైఎస్సార్ తెలంగాణ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి దేవరం రామకృష్ణారెడ్డి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గడీల పాలన నడుస్తుందని ప్రజాస్వామ్య బద్ధంగా పార్టీ కార్యాలయంలో తన పాదయాత్రకు పర్మిషన్ ఇవ్వాలని నిరాహార దీక్ష చేస్తున్న షర్మిలమ్మను అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి మురళి, పట్టణ యూత్ ప్రెసిడెంట్ ఠాగూర్ మరియు వైయస్సార్ తెలంగాణ పార్టీ మహిళా నాయకురాలు పసుపులేటి యశోద, ఝాన్సీ రాధా సక్కుబాయి భవాని కోటి అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా చల్లమల్ల కృష్ణారెడ్డి



మునుగోడు. వార్త మిర్రర్ :టీపీసీసీ (ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియామకమైన మునుగోడు నియోజకవర్గ శ్రీ చల్లమల్ల కృష్ణారెడ్డికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపిన కిష్టాపురం గ్రామశాఖ అధ్యక్షులు సురిగి నర్సింహా గౌడ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్**

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 10: రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండలం మంగళ్ పల్లి గ్రామం తూల పార్వతమ్మ మరణించడం జరిగింది స్థానిక యువ నాయకుడు దేరంగుల మహేందర్ ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి జెడ్పిటిసి మరియు ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న మరి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకోవడం జరిగింది తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 3000 రూపాయల సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వరికుప్పల వెంకటేష్ తేజ మహేష్ దేరంగుల మహేందర్ చెన్న మౌనివెంకటేష్ పాల్గొనడం జరిగింది

## ఘనంగా కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ జన్మదిన వేడుకలు




తుర్కయంజాల్,వార్త మిర్రర్: జిల్లా కౌన్సిలర్ అసోసియేషన్ అధ్యక్షురాలు, తుర్కెండాలు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురా లు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శనివారం ఆమె నివాసంలో కార్యకర్తలు కేక్ కట్ చేసి శాలువాల తో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చెన్నయ్య, భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



హైదరాబాద్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 10: హైదరాబాద్ ఎమ్మెల్సీ శ్రీ కశిరెడ్డి నారాయణ రెడ్డి నిన్న సాయంత్రం తెలంగాణ రాష్ట్ర పంచాయతీ మరియు గ్రామీణ శాఖ సెక్రటరీ సందీప్ సుల్తానియా కుమారై రిసెప్షన్ శంషాబాద్ ఫోర్ట్ గ్రాండ్ లో జరుగగా ఆ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వెల్దండ మండల చెందిన నాయకులు సంజీవ్ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మరియు కల్వకుర్తి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 10:రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్. కొండల్ యాదవ్. రమేష్ నాయక్. చౌదర్పల్లి వార్డ్ నెంబర్ తిరుపతి. జగన్. ఆప్కార్ వెంకటేష్. రాహుల్ నాయక్. సురేందర్ రెడ్డి. అభినయ్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. గన్నోజు సత్యం. తదితరులు పాల్గొన్నారు

## టి పి సి సి ఉపాధ్యక్షులుగా కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



వార్త మిర్రర్ ప్రతినిధి సూర్యపేట జిల్లా డిసెంబర్ 10: టి పి సి సి ఉపాధ్యక్షులుగా 24 మందిని ప్రకటించగా అందులో మొదటిగా ప్రకటించిన కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పేరు ప్రకటించడంతో కోదాడ హుజూర్ నగర్ నియోజకవర్గాలలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు సంతోషం వ్యక్తం చేశారు.



# నటి శ్రీలీలకు బోలెడు ఛాన్సులు

## ధమాకా తరవాత క్యూ కట్టిన నిర్మాతలు

సినీరంగంలో తారలు వెలుగులోకి రావడానికి చాలా సమయమే పడుతుంది. కొందరు నటీమణులకు ఎన్ని సినిమాలు చేసిన అంతగా గుర్తింపు రాదు. అదే కొందరి విషయంలో మాత్రం ఒకటీ లేదా రెండు సినిమాలతో రావలిసిన దానికంటే ఎక్కువే గుర్తింపు వస్తుంది. ఈ విషయంలో శ్రీలీల నక్క తోకను తొక్కి వచ్చినట్టుంది. 'పెళ్ళి సందడి' సినిమాతో సినీరంగంలోకి ఎంట్రీ ఇచ్చిన శ్రీలీలకు మొదటి సినిమాతోనే యూత్‌లో విపరీతమైన క్రేజ్ వచ్చింది. ఈ సినిమా భారీ విజయం సాధించకపోయిన శ్రీలీల నటన, అందాల ఆరబోతకు టాలీవుడ్ ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఈ ఒక్క సినిమాతో శ్రీలీలకు తెలుగులో వరుసగా అవకాశాలు క్యూ కట్టాయి. టాలీవుడ్ యువ హీరోలు దాదాపుగా ఈమె వైపే మొగ్గుచూపుతున్నారు. ఇదిలా ఉంటే తాజాగా ఈమెకు మహేష్‌తో నటించే చాన్స్ వచ్చినట్లు తెలుస్తుంది. టాలీవుడ్ వర్గాల సమాచారం ప్రకారం శ్రీలీలకు మహేష్‌బాబు సినిమాలో చాన్స్ వచ్చిందని టాక్. త్రివిక్రమ్-మహేష్‌బాబు కాంబోలో తెరకెక్కుతున్న చిత్రం కోసం ఈమెను చిత్రబృందం ఎంపిక చేశారట. ఈ చిత్రంలో మేయిన్ లీడ్‌లో పూజా హెగ్డే నటించనుండగా.. సెకండ్ హీరోయిన్‌గా శ్రీలీల నటించనుందని సమాచారం. అయితే మేకర్స్ నుండి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం ఈ బ్యూటీ చేతిలో అరడజనుకు పైగా సినిమాలున్నాయి. అందులో రవితేజ ధమాకా రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. దీనితో పాటు బాలకృష్ణ కూతురిగా నటిస్తుంది. ఇవే కాకుండా రామ్-బోయపాటి కాంబోలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంట్టంల్గ÷నర్‌లోనూ శ్రీలీల హీరోయిన్‌గా ఎంపికైంది.



# వీరయ్య వచ్చేస్తున్నాడు


సీనియర్ కథానాయకుడు చిరంజీవి నటిస్తున్న కొత్త సినిమా 'వాల్తేరు వీరయ్య' విడుదల తేదీని ప్రకటించారు. జనవరి 13న ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తామని చిత్ర బృందం తాజాగా వెల్లడించింది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు బాబీ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్నారు. శృతి హాసన్ నాయికగా నటిస్తున్నది. మరో ముఖ్య పాత్రలో హీరో రవితేజ కనిపించనున్నారు.దేవి శుపసాద్ సంగీతాన్ని అందిస్తున్నారు. వింటేజ్ చిరంజీవి ఇమేజ్‌ను గుర్తు చేసేలా పోర్ట్ ఏరియా బ్యాక్‌డ్రాప్‌లో పూర్తి కమర్షియల్ మూవీగా ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నారు. మరోవైపు బాలకృష్ణ నటించిన 'వీరసింహారెడ్డి' చిత్రాన్ని జనవరి 12వ తేదీన విడుదల చేస్తామని తాజాగా ఆ చిత్రబృందం ప్రకటించింది. ఇద్దరు స్టార్ హీరోల చిత్రాలు వరుస తేదీల్లో విడుదలవడం సినీ ప్రియుల్లో ఆసక్తిని కలిగిస్తున్నది.

# వరుస చిత్రాలతో బిజీగా రజనీ




సూపర్ స్టార్ రజనీకాంత్‌కు తమిళంలో ఎంత క్రేజ్ ఉందో తెలుగులోనూ అంతే క్రేజ్ ఉంది. కోలీవుడ్‌లో ఆయన సినిమాలకు ఎలాంటి సెలబ్రెషన్స్ జరుగుతాయో.. ఇక్కడ కూడా అదే రేంజ్‌లో సెలబ్రెషన్స్ జరుగుతాయి. రజనీ సినిమా వస్తుందంటే ప్రేక్షకులే కాదు సినీ సెలెబ్రిటీల సైతం ఆసక్తితో ఎదురు చూస్తుంటారు. ప్రస్తుతం నెల్సన్ కుమార్ దర్శకత్వంలో 'జైలర్' సినిమా చేస్తున్నాడు. ఇప్పటికే చిత్రబృందం రిలీజ్ చేసిన పోస్టర్‌లు సినిమాపై విపరీతమైన అంచనాలు క్రియేట్ చేశాయి. ఈ సినిమా తర్వాత రజనీ లైకా ప్రొడక్షన్ సంస్థలో వరుసగా రెండు సినిమాలు చేయనున్నాడు. అందులో ఒక సినిమాకు 'డాన్' ఫేం శిబి చక్రవర్తి దర్శకత్వం వహించనుండగా, మరొకటి రజనీ కుమార్తె ఐశ్వర్య దర్శకత్వం వహిస్తుంది. దీనికి 'లాల్ సలాం' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. అయితే ఈ చిత్రంలో రజనీ గెస్ట్ రోల్‌లో మాత్రమే కనిపించనున్నాడు. అతిథి పాత్రే అయినా రజినీ రోల్ చాలా స్ట్రాంగ్‌గా ఉంటుందని టాక్ వినిపిస్తుంది. విష్ణు విశాల్, విక్రాంత్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం త్వరలో షూటింగ్ ప్రారంభించ నుంది.కాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఈ సినిమా బాలీవుడ్ చిత్రానికి రీమేక్‌గా తెరకెక్కనున్నట్లు వార్తలు వస్తున్నాయి. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్, రాజ్ కుమార్ రావు నటించిన 'కాయ్ పో చే!' సినిమాకు రీమేక్‌గా తెరకెక్కిస్తున్నారట, స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రాజకీయ అంశాలతో పాటు మతపరమైన వివాదాస్పద సన్నివేశాలు కూడా ఉన్నాయి. తమిళ నేటివిటీకి తగ్గట్లు కొన్ని మార్పులు చేర్పులు చేస్తున్నారటని కోలీవుడ్ వర్గాల సమాచారం. అయితే ఇందులో నిజమెంతుందో తెలియాల్సి ఉంది. ఈ చిత్రానికి ఏ.ఆర్ రెహమాన్ సంగీతం సమకూర్చుతున్నాడు.

# డిసెంబర్ 30న విడుదల కానున్న టాప్‌గేర్



ఆది సాయికుమార్, రియా సుమన్ జంటగా శశికాంత్ దర్శకత్వంలో కె.వి.శ్రీధర్ రెడ్డి నిర్మిస్తున్న చిత్రం 'టాప్ గేర్'. విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా నుంచి శుక్రవారం ఓ పాటను రిలీజ్ చేశారు. 'వెన్నెల వెన్నెల.. నువ్వు నా వెన్నెల. దైవమే ప్రేమగా పంపెనే నిన్నిలా.. నిండుగా నువ్వుగా పండెనే నా కల' అంటూ సాగిన మెలోడీ సాంగ్‌లో ఆది, రియా జంట ఆకట్టుకుంది. హర్షవర్ధన్ రామేశ్వర్ కంపోజ్ చేసిన పాటకి రామజోగయ్య శాస్త్రి అందమైన లిరిక్స్ రాశారు. సిద్ శ్రీరామ్ వాయిస్‌తో పాటకు హైప్ రావడంతో పాటు యూత్‌కి కనెక్ట్ అయ్యేలా ఉంది. బ్రహ్మాజీ, సత్యం రాజేష్, మైమ్ గోపి, శత్రు, బెనర్జీ, చమ్మక్ చంద్ర ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ మూవీ షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. డిసెంబర్ 30న సినిమా విడుదల చేయనున్నట్టు ప్రకటించారు.




# క్రిస్మస్ కానుకగా వస్తోన్న రణ్‌వీర్ సర్కస్ మూవీ

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. 'రామ్‌లీల', 'బాజీరావు మస్తానీ', 'పద్మావతి' వంటి సినిమాలతో తెలుగులోనూ మంచి క్రేజ్ తెచ్చుకున్నాడు. గతేడాది ఈయన నటించిన '83' రిలీజై పాజిటీవ్ టాక్ తెచ్చుకుంది. కానీ కలెక్షన్‌ల పరంగా ఫేయిల్యూర్‌గా మిగిలింది. 1983 క్రికెట్ వరల్డ్ కప్ ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రం గొప్ప ప్రశంసలు దక్కించుకుంది. ప్రస్తుతం సర్కస్ అనే పీరియాడిక్ కామెడీ సినిమా చేస్తున్నాడు. రోహిత్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులలో బిజీగా ఉంది. తాజాగా మేకర్స్ ఈ సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఈ చిత్రాన్ని క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 23న రిలీజ్ చేస్తున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రాన్ని టీ సరిస్ ఫిలింస్, రిలయన్స్ ఎంటర్‌టైనమెంట్స్‌తో కలిసి రోహిత్ శెట్టి స్వీయ నిర్మాణంలో రూపొందించాడు. ఇప్పటికే చిత్రం నుండి రిలీజైన పోస్టర్‌లు, టీజర్ సినిమాపై విపరీతమైన అంచనాలు క్రియేట్ చేశాయి. ఈ చిత్రంలో రణ్‌వీర్‌కు జోడీగా పూజా హెగ్డే, జాక్వెలిన్ ఫెర్నాండేజ్‌లు నటిస్తున్నారు. ఈ సినిమాలో రణ్‌వీర్ ద్విపాత్రాభినయం చేస్తున్నాడు.